Regd. No. M. 8111

సంపుటం 49 సంచిక 113

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం జూలై 24-7-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

301732

ఆంధ్రపత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

	రు.	పైసలు
సంవత్సరం చందా ...	28	00
అర్ధ సంవత్సరం చందా ...	14	00
మూడు నెలల చందా ...	7	00
నెల చందా (పోస్టుద్వారా) ...	2	50
విడిప్రతి పాదారగ దినములలో ...		7
ఆదివారపు దినపత్రిక ...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు.	పైసలు
సంవత్సరం చందా ...	13	00
అర్ధ సంవత్సరం చందా ...	6	50
విడి ప్రతిక ...		25

భారతి (సాహిత్య మానవతిక)

సంవత్సరం చందా ...	12	00
అర్ధ సంవత్సరం చందా ...	6	00
విడి ప్రతి ...	1	00

పారిశ్రామిక సంస్థల్లో కార్మిక తగాదాల పరిష్కారానికి కొత్త ఏర్పాటు

ప్రభుత్వరంగంలో రాయబారసంఘాలు, ప్రైవేటురంగంలో సయోధ్యసంఘాలు

భారీ పరిశ్రమల్లో సమష్టిమండలులు

కార్మికశాఖపద్దు ప్రతిపాదిస్తూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, విజయవాడ, విశాఖ, గుంటూరు పురపాలక సంఘాలలోకూడా సిబ్బంది కౌన్సిళ్లు నెలకొల్పాలని నిర్ణయం

ఆంధ్రపత్రిక (పత్రికా విలేఖరి) హైదరాబాదు, జూలై 24:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వర్తమాన సంవత్సరం, కార్మిక కార్యక్రమంక్రింద ప్రభుత్వరంగములో రెండు అంచెల రాయబార సంఘాలను, వ్యాపారరంగములో కార్మికసంబంధ సంఘాలను, కొన్ని భారీపరిశ్రమలలో సమష్టిసిబ్బందిమండలులను ఏర్పాటు చేయనున్నది.

నేడు శాసనసభలో రు 35,80,800 లకు 'కార్మిక' పద్దును ప్రతిపాదిస్తూ కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి పై విషయం వెల్లడించారు.

శ్రీ గురుమూర్తి ఇంకా ఇలా చెప్పారు: "కార్మిక సమస్యలను సమర్థవంతముగా పరిష్కరించే నిమిత్తము ప్రభుత్వరంగములో జిల్లా లేదా కార్టానా, లేదా యూనిట్ స్థాయిలో రెండు అంచెల రాయబార సంఘాలను, రైల్వేలు, రక్షణశాఖలలో అమలులో వున్న మాదిరిగా రాష్ట్ర స్థాయిలోను రాయబార సంఘాలను ఏర్పాటు చేయదలచాము. స్థానిక సమస్యలు పరిష్కారము కావలసిన స్థాయిలోనిసంఘంలో కార్మికశాఖ స్థానిక ఉద్యోగి యూనియన్ ప్రతినిధి, లేబరు ఆఫీసరు వుంటారు. రాష్ట్ర స్థాయిలోని సంఘంలో కార్మికశాఖ కార్యదర్శి, ఆశాఖ అధిపతి, కార్మిక కమిషనర్, లేదా వారి ప్రతినిధి, కార్మికుల ప్రతినిధులు వుంటారు. ఈ సంఘాలు తరచు సమావేశమవుతూ ప్రభుత్వరంగములోని సమస్య లన్నింటినీ పరిష్కరించుటకు కృషిచేస్తాయి.

వ్యాపార రంగములో రాష్ట్ర మదింపు, అమలుసంఘం వారి నిఘాగ్రహపు అనుసరణముగా ప్రభుత్వము పంపదారా, జవులిపరిశ్రమలలో త్రైపక్ష కార్మిక సంబంధ సంఘాల ఏర్పాటుకు నిబంధనలు తయారుచేసింది. ఈ సంఘాల నిర్మాణము జరుగుతోంది. ఇవి కొంతి కాలమునుండి శేరిలో అమల్లో వున్న సంఘాల పద్ధతిలో వుంటాయి. యాజమాన్యాలు, యూనియనులనుండి సమాన సంఖ్యలో ప్రతినిధులు వుంటారు. ఈ సంఘాల ఏర్పాటు ద్వారా యజమానులు, కార్మికులమధ్య తగాదాలకు అవకాశాలు తగ్గి శాంతియుత పరిష్కారానికి పాదనము కాగలదని ఆశిస్తున్నాను.

హైదరాబాదు కార్పొరేషన్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం లాంటి పెద్ద పురపాలక సంఘాలలో సమిష్టి సిబ్బంది మండలులను ఏర్పాటు చేయదలచాము. ఇంగ్లండులోని విట్లీ కమిషన్నిర్ణయ సమూనాలో పనిచేయడం లో ఇల్లాంటి సంఘాలు ఏర్పాటు చేయబడినవి.

మండీలలో పనిచేసే హమ్మాలీల ఇబ్బందులను పరిశీలించి నివారణోపాయములను సూచించే నిమిత్తము ప్రభుత్వము ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఇదే విధంగా కాంట్రాక్టు కూలీలజీవన పరిస్థితులను గురించి పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నాము.

కార్మిక సంబంధాలు చక్కగా వుండడంకుకు ఏ ఏ అంశాలు అవసరమో గ్రోడీకరించే నిమిత్తము కార్మిక పనోధ్యతకు మంచిపేరువున్న పరిశ్రమలలోని ఏ. యల్. టి. డి., హైదరాబాద్ లోని వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లలోని పరిస్థితుల పరిశీలన జరిగింది. సమిష్టి సంప్రదింపులద్వారా పరిష్కరించుకున్న దీర్ఘకాల వివాదాలద్వారా ఈ పనోధ్యత పుదిరింది అక్కడ.

1961 లో 7 వివాదాలలో విచ్ఛిన్న మధ్యవర్తిత్వము 291 తగాదాలలో సమాధానపర్చబడినవి అవసరము ఏర్పడింది. ఇందులో 130 కేసులలో సమాధానము కుదిరింది. 88 తగాదాలను పరిష్కారము నిమిత్తము పంపబడినవి. పరిష్కారం చేయబడింది. పమ్మెలు, పనిలోజులనష్టము తగ్గింది. 1960 లో 61 పమ్మెలు 198,290 పనిలోజులు నష్టమైతే 1961 లో 49 పమ్మెలు, 1,58,922½ పనిలోజులు నష్టమయ్యాయి. 1961 లో 7 కేసులలో కత్యంతిరము లేక ప్రభుత్వము కార్మికవివాదాల చట్టనిబంధనలను పుల్లంఘించి వందుకుగాను యజమానులపై ప్రాసిక్యూషన్ నుంజారుచేయబడినవి వచ్చింది.

1961-62 లో తీర్పులు నష్టందాలను అమలుజరపని కేసులు 42, క్రమశిక్షణల నిబంధనలక్రింద గుర్తింపుకు సంబంధించి 18 కేసులు వచ్చాయి. రాష్ట్రమదింపు, అమలు పరిశీలనాశాఖవారి కృషిఫలితముగా 38 కేసులలో తీర్పులు, నష్టందాలు అమలుజరిగాయి. 12 సందర్భాలలో యూనియన్‌లకు పరిగణన లభించింది.

ఒక్కటి మినహా అన్ని జవులిమిల్లులు, అయిదు సీమెంటు కర్మాగారాలు, 11 లో 10 పంచదార కర్మాగారాలు చేతనమండలుల సిఫార్సులను అమలు జరిపాగు. జనపనార మిల్లులన్నీ కూడా జనపనార చేతనమండలి సిఫార్సులను అమలు జరిపాయి.

1961 లో 1112 ప్రమాదాలు జరిగాయి. ఇందులో 314 గురు మరణించారు. మరణించినవారి కేసులలో రు 3,94,006. 4500 ఇతర ప్రమాదాలకు గు 49,745.48 లు చెల్లించబడింది. గత సంవత్సరంలో 87 కార్మిక సంఘాలు నమోదు అయ్యాయి. 67 సంఘాల నమోదు రద్దు అయింది.

1960-61 ఆర్థిక సంవత్సరానికి 170 యూనియనులు సమర్పించిన వార్షిక నివేదికలను పరిశీలించి ఈ యూనియనులపధ్యత్వము 30,938 గా వుంది. ఇందులో పురుషులు 24,093 స్త్రీలు 6,845 మంది వున్నారు. ఈ యూనియనుల ఆదాయం రు. 1,10,990.54లు ఖర్చు 1,00,678.26 లు.

వందమంది, ఇంకా తక్కువమంది కార్మికులువుండే కర్మాగారాలన్నింటికీ ప్రమాణిత సేవానిబంధనలను అమలు జరుగుటకు వీలుగా ప్రస్తుతపు కేంద్ర శాసనమునుపాసే 'స్థాయి వృత్తిర్యులకు' కొత్తశాసనము చేసే విషయం ప్రభుత్వమువారి పరిశీలనలో వుంది."

ఆ పాంతానికి మంత్రి కర్మాగారాల దట్టము, పరిశ్రమల విద్యాతిరగతులు, కార్మిక పలహామండలి, కనీస మజూరీల దట్టము, ప్రమాణి పొకర్యాలనట్టము, ఆరోగ్య భీమా పథకములు గూర్చి ప్రస్తావించి వాటిలో జరిగిన అభివృద్ధిని సమీక్షించారు

సమస్యలు పరిష్కరించుటకు కుత్నిస్తాయి.

వ్యాపార రంగములో రాష్ట్ర మదింపు, అమలుసంఘం వారి నిఘాగ్రహపు అనుసరణముగా ప్రభుత్వము పంపదారా, జవులిపరిశ్రమలలో త్రైపక్ష కార్మిక సంబంధ సంఘాల ఏర్పాటుకు నిబంధనలు తయారుచేసింది. ఈ సంఘాల నిర్మాణము జరుగుతోంది. ఇవి కొంతి కాలమునుండి శేరిలో అమల్లో వున్న సంఘాల పద్ధతిలో వుంటాయి. యాజమాన్యాలు, యూనియనులనుండి సమాన సంఖ్యలో ప్రతినిధులు వుంటారు. ఈ సంఘాల ఏర్పాటు ద్వారా యజమానులు, కార్మికులమధ్య తగాదాలకు అవకాశాలు తగ్గి శాంతియుత పరిష్కారానికి పాదనము కాగలదని ఆశిస్తున్నాను.

హైదరాబాదు కార్పొరేషన్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం లాంటి పెద్ద పురపాలక సంఘాలలో సమిష్టి సిబ్బంది మండలులను ఏర్పాటు చేయదలచాము. ఇంగ్లండులోని విట్లీ కమిషన్నిర్ణయ సమూనాలో పనిచేయడం లో ఇల్లాంటి సంఘాలు ఏర్పాటు చేయబడినవి.

మండీలలో పనిచేసే హమ్మాలీల ఇబ్బందులను పరిశీలించి నివారణోపాయములను సూచించే నిమిత్తము ప్రభుత్వము ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఇదే విధంగా కాంట్రాక్టు కూలీలజీవన పరిస్థితులను గురించి పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నాము.

కార్మిక సంబంధాలు చక్కగా వుండడంకుకు ఏ ఏ అంశాలు అవసరమో గ్రోడీకరించే నిమిత్తము కార్మిక పనోధ్యతకు మంచిపేరువున్న పరిశ్రమలలోని ఏ. యల్. టి. డి., హైదరాబాద్ లోని వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లలోని పరిస్థితుల పరిశీలన జరిగింది. సమిష్టి సంప్రదింపులద్వారా కుదుర్చుకున్న దీర్ఘకాల వివాదాలద్వారా ఈ పనోధ్యత కుదిరింది అక్కడ.

1961 లో 7 వివాదాలలో విచ్ఛిన్న మధ్యవర్తిత్వము 291 తగాదాలలో సమాధానపర్చబడినవి అవసరము ఏర్పడింది. ఇందులో 130 కేసులలో సమాధానము కుదిరింది. 88 తగాదాలను పరిష్కారము నిమిత్తము పంపబడినవి పరిష్కరించింది. పమ్మెలు, పనిలోజులనష్టము తగ్గింది. 1960 లో 61 పమ్మెలు 198,290 పనిలోజులు నష్టమైతే 1961 లో 49 పమ్మెలు, 1,58,922½ పనిలోజులు నష్టమయ్యాయి. 1961 లో 7 కేసులలో కత్యంతిరము లేక ప్రభుత్వము కార్మికవివాదాల చట్టనిబంధనలను పుల్లంఘించి వందుకుగాను యజమానులపై ప్రాసిక్యూషన్ నుంజారుచేయబడినవి వచ్చింది.

1961-62 లో తీర్పులు నష్టందాలను అమలుజరపని కేసులు 42, క్రమశిక్షణల నిబంధనలక్రింద గుర్తింపుకు సంబంధించి 18 కేసులు వచ్చాయి. రాష్ట్రమదింపు, అమలు పరిశీలనాశాఖవారి కృషిఫలితముగా 38 కేసులలో తీర్పులు, నష్టందాలు అమలుజరిగాయి. 12 సందర్భాలలో యూనియన్‌లకు పరిగణన లభించింది.

ఒక్కటి మినహా అన్ని జవులిమిల్లులు, అయిదు సీమెంటు కర్మాగారాలు, 11 లో 10 పంచదార కర్మాగారాలు చేతనమండలుల సిఫార్సులను అమలు జరిపాగు. జనపనార మిల్లులన్నీ కూడా జనపనార చేతనమండలి సిఫార్సు

చైనాలో భారత రాయబారిగా ఝా

న్యూఢిల్లీ, జులై 23:—చైనాలో భారతరాయబారిగా శ్రీ సి. ఎస్. ఝాను నియమించనున్నట్టు తెలిసింది.

కెనడాలోని భారత హైకమీషనరు శ్రీ బి. ఎన్. చక్రవర్తిని సమితిలో ఝా స్థానే శాశ్వతప్రతినిధిగా నియమించి, ప్రస్తుతం వియత్నాంలో సమితి అజ్మాయిషీ సంఘం అధ్యక్షులుగా ఉన్న శ్రీ పార్థసారథిని కెనడాలో హైకమీషనరుగా వేయవచ్చని తెలుస్తోంది.

ప. బెంగాల్ మంత్రి ముఖర్జీ మృతి

కలకత్తా, జూలై 23: ప. బెంగాల్ రాష్ట్ర వ్యవహారాల మంత్రి, శ్రీ కాళీ పాదముఖర్జీ నేరాలకు సంబంధించిన వ్యాధితో నేటిరాత్రి 11 గంటలకు కలకత్తాలోనివారి నివాస గృహంలో మరణించారు. వారి వయస్సు 62 సంవత్సరాలు.

వారికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు వున్నారు.

మొదట కాల్పులు జరిపింది చైనాయే: మీనన్ స్పష్టీకరణ

లడక్ పోరు యుద్ధానికి దారితీయదని చైనా విదేశాంగమంత్రి చెన్ యీ ప్రకటన

జెనీవా, జూలై 24:

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీతో నిన్నటిదాకా మిక్కడ సంభాషణలు జరిపినమీదట భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విలేఖరులతో ముచ్చటిస్తూ భారత చైనా సరిహద్దులలో మొదట కాల్పులు జరిపినది చైనీయులే నని నొక్కి వక్కాణించారు.

చైనా, భారత్ సరిహద్దులలో దురాక్రమణలపై ఆరోపణలు, ప్రత్యారోపణలుగురించి ప్రస్తావించి శ్రీ కృష్ణ మీనన్ యిలా అన్నారు:

"వాటిలో చాలాభాగం అవాస్తవిత ప్రాంతాలు. చైనావారికి కాపలా కేంద్రాలు వున్నవి; భారత్‌కూ వున్నవి.

"ఒక్కక్కప్పుడు వారు మే మే మొదట కాల్పులు జరిపామంటారు. ఒక్కొక్కసారి మేము వారిపై ఆట్టి ఆరోపణలు చేస్తాము. విజానికి చైనీయులే మొదటికాల్పులు సాగించారు."

వివాదగ్రస్థ ప్రాంతం పొడుగునా ఇనుప కుళ్ళకంచె పాతగాదా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా "మేము విజ్ఞులం. తీగలు గీగలు పెట్టం" అని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

సమరానికి దారితీయదు

చైనామంత్రి అభిప్రాయం

జెనీవా, జులై 24: భారత్ తో సరిహద్దు సమస్యను స్థానిక సమస్యగా పరిగణిస్తున్నామని, సమరానికి దారితీయదని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ గతరాత్రి యిక్కడ విశదపరిచారు.

లావోస్ సమస్యపై ప్రాచ్యమిత రాజ్యాలమధ్య సమాధానం పొడసినందుకు సంతోషచిహ్నంగా వింగు జరిగినప్పుడు విలేఖరులతో చెన్ యీ ముచ్చటిస్తూ పైవిధంగా అన్నారు.

లడఖ్ పరిస్థితి

న్యూఢిల్లీ, జులై 23: గత శనివారం నుంచి భారతీయులపై చైనీయులు కాల్పులు జరిపిన లగాయతు చిప్‌చాప్ నదీలోయ ప్రాంతంలోకాని, పంగాంగ్ సరస్సు ప్రాంతంలోకాని తిరిగి కాల్పులు సంభవించినట్లు వర్తమానం రాలేదని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

జులై 10 నుంచి చైనావారి చక్రబంధానికి గురైన గాల్వన్ స్థావరం వద్ద పరిస్థితి అదేవిధంగా వున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

చైనీయులపైభారతీయులు కాల్పులు సాగించినట్లు ఆరోపిస్తూ పెకింగ్ పంపిన నిరసనపత్రం పరిశీలనలో కలదన్నారు.

జులై 16, 19 తేదీలలో చైనా కేంద్రంపై భారతీయ సైనికులు జరిపినట్లు పెకింగ్ రేడియో మొన్న చేసిన ప్రకటనకు ఎట్టిదైనా ఆధారం లేదన్నారు.

పంగాంగ్ సరస్సుప్రాంతంలో చైనీయుల కాల్పులవల్ల భారతి గస్తీ బృందానికి ఎట్టినష్టం సంభవించలేదన్నారు.

చిప్‌చాప్ ప్రాంతంలో ఒక భారత యోధునికి చేతికి తుపాకిగుండు దెబ్బ తగిలిందని, బొమిక్కూడా విరిగిందికాని తీవ్రపమాదంలేదని, ఇంకొక యోధునికి తూటా దూసుకుపోయిందని చెప్పారు.

భారతపదాతి దళాధిపతి నేతృత్వంలో చైనావారి దళాధిపతి నేతి నిన్న లడఖ్‌కు విమానంలో వెళ్లినట్లు తెల్పడించారు.

చైనా దళాలపై భారత సేన 2 సార్లు కాల్పులు జరిపిందట!

పీపుల్స్ డెయిలీపత్రిక అసత్య ఆరోపణ: చర్చలద్వారాసమస్యతేల్చుకోవాలనినీతులు

పెకింగ్, జూలై 23: సింకియాంగ్ లోకి దురాక్రమణ జరిపి భారతసేనలు రెండుపార్శ్వ చైనా సేనలను రెచ్చగొడుతూ కాల్పులు జరిపాయని పెకింగ్ పీపుల్స్ డెయిలీ నేడు మొదటిపుటలో నివేదించింది.

ఈ వార్తాపత్రిక శనివారంనాడు చిప్‌చాప్ నదీలోయ ప్రాంతంపైభారత సేనలు చైనా దళాలపై కాల్పులు కాల్పులు జరిపిందని ఆరోపిస్తూ సుదీర్ఘ ప్రకటన చేసింది.

చైనా-భారత్ సరిహద్దు పడమటి భాగాన శాంతియుత పరిస్థితికి హామీనిస్తూ భారత్ చైనా సరిహద్దునుండి తన సేనలను తక్షణం తొలగించాలని ఈసారి హద్దు సమస్య సంప్రతింపుల ద్వారా మాత్రమే పరిష్కారం కావలసియున్నదని సైనికచర్య దీనికి పరిష్కారం కాజాలదని వార్తాపత్రిక పేర్కొన్నది.

ఈ సంఘటనకు ఒకరోజు ముందుగా చైనాసేనలు చిప్‌చాప్ నదీలోయలో భారత స్థావరాన్ని చుట్టుముట్టాయని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారి ఆరోపించటంతో పరిహరించ్చు సమస్య విషయంలో భారత్ వహిస్తున్న ధోరణి చైనా ప్రజలకు తొలిసారి స్పష్టమయ్యిందని సైనిక దాడిని జరపటానికి భారతి ప్రతినిధి ఈకుతంత్రాన్ని పన్నారని వార్తాపత్రిక వుల్లేఖించింది.

వార్తాపత్రిక ఇరుపక్షాలలోని సేనాబలాల వివరాలు ప్రకటించనందున పరిస్థితిలోని తీవ్రతను అంచనా వేసుకోవటానికి ప్రజలకు వీలుకలగటం లేదని ఇచటి దౌత్యపరిశీలకులు భావిస్తున్నారు.

పెకింగ్ లో వాతావరణం పూర్తిగా మామూలుగా వుంది. స్వదేశాలలోనో లేక పెకింగ్‌కు సమీపంలోని సముద్ర తీర విడిది పైటాహోలోనో వున్న పెక్కుమంది దౌత్యప్రతినిధులు, విదేశ పత్రికా ప్రతినిధులు వెంటనే తిరిగి రావల్సిన సూచనలు కనపడటంలేదు.

నవచైనా వార్తాసంస్థ కథ

శనివారంనాడు చైనా సరిహద్దు స్థావరంపై దాడిచేసిన భారతసేనలు, ఏ దురాక్రమణ స్థావరం నుంచి ముందుకు చొచ్చుకుని వచ్చాయో, ఆ స్థావరానికి తిరిగి వెళ్లాయని నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

చిప్‌చాప్ లోయలో జరిగిన సంఘటనగురించి ఈ వార్తా సంస్థ ఇలా వివరించింది.

శనివారం మధ్యాహ్నం, తేలిక రకం మరణపాకులతో సాయుధమైన భారత సేనలు చైనా భూభాగంలోని తమ దురాక్రమణ స్థావరంనుంచి బయలుదేరి, చైనా సరిహద్దు స్థావరం పైకి వచ్చాయట. భారతసేన రెండుములాలగ చీలి 6.35 గంటలవేళ స్థానిక కాలమానం ప్రకారం దక్షిణంనుంచి ఈ స్థావరంపై వుచ్చాయట. చైనా స్థావరానికి 200 మీటర్ల వరకురాగానే, చైనా సరిహద్దు సైనికులు, చైనా యూపీ, ఫిప్పట్లు కొడుతూ, ముందుకు రావదని హెచ్చరించారట. అయితే ఈ హెచ్చరికలు పాటించకుండా ముందుకు త్రాసుకొనివచ్చి 7 గంటలప్పుడు హఠాత్తుగా చైనా స్థావరంపై కాల్పులలో మొదలుపెట్టారట. ఈలోగా భారతసైనికులను తీసుకుని వచ్చేలారీ వాయువ్యంనుంచివస్తూ చైనా సరిహద్దు దాటి ఈశాన్యంగా వళ్ళి, చైనా స్థావరం పైపు వళ్లిందట.

భారతసైనికులు కాల్పులు జరుపుతూ ఉపద్రవం తెచ్చి పెడుతున్నందువల్ల విధిలేక చైనా సేనలు ఆత్మరక్షణకు ఎదురు కాల్పులు జరిపాయట. ఇలా 20 నిముషాలసేపు కాల్పులు సాగించి, తరువాత, చైనాసేనలు తిమంతామే కాల్పులు విరమించాయట అయినా భారతసేనలు ఆడపాదడపా రాత్రి 9 వరకూ కాల్పులు సాగిస్తూనే ఉన్నవట.

రు 60 వేలకు గాడిదను కొన్న భారత ప్రభుత్వం

బెంగుళూరు, జూలై 23: జిల్లావిభజన జరిగినవెంటనే భారత్ వేలంపాటలో రు 60,000 లకు ఒక గాడిదను కొనుక్కున్నదని నేడు మైసూర్ శాసనసభలో రాష్ట్ర రెవిన్యూమంత్రి, శ్రీ ఎం. వి. కృష్ణప్ప వెల్లడిచేశారు.

విభజన సమయంలో భారత్, పాకిస్థాన్‌లకు ఒక గాడిదను గూర్చి తీగాదా వచ్చిందని చివరకు గాడిదను వేలం చేయటానికి నిర్ణయించారని వారు తెల్పారు. పాకిస్థాన్‌కు డబ్బు, భారత్‌కు గాడిద లభించాయని, ఆ గాడిద పంజాబ్‌లో ఇప్పటికీ వున్నదని వారు చెప్పారు.

పశుగణాభివృద్ధి పద్ధులపై జరిగిన చర్చకు సమాధానంచెప్తూ వారీ విషయాన్ని వెల్లడిచేశారు.

మధ్యప్రదేశ్‌లో గోదావరిపై డాం

ఆంధ్ర సరిహద్దున నిర్మించాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం: మంత్రి ప్రకటన

భోపాల్, జూలై 23:

మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో గోదావరినదిమీద ఒకడామును నిర్మించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రణాళికలమంత్రి శ్రీ తాకల్‌మల్ జైన్ చెప్పారు.

గోదావరి జేసిన్‌లో నిర్మించదలచిన అనేక ప్రాజక్టులను కృష్ణా గోదావరి కమిషన్‌కు సూచించినట్లు, వానిలో ఈ డాము ఒకటని మంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్ - ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో నిర్మించే ఈ డాము స్థలితముగా తమ రాష్ట్రంలో కొంతభూమి మునిగిపోతుందని అయితే ఎంతభూమి మునిగేది ఎంత అటవీ సంపద నష్టమయ్యేది అప్పుడే చెప్పడము సాధ్యముగాదని మంత్రి తెలియజేశారు. ఈ ప్రాజక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి నివేదికలేమీ ఎదురు చూస్తున్నామన్నారు.

అవినీతి పెరగడమేగాక ఆర్థికంగాకూడా విశేషనష్టం

ఆంధ్రలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలని శాసనసభలో తెన్నేటి ప్రభృతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక (పత్రికా విలేఖరి) హైదరాబాద్, జూలై 23:

ఎక్సైజు, మద్యనిషేధం పద్దుల చర్చలలో పాల్గొన్న పలువురు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథంతోసహా మద్యనిషేధం ఆంధ్రప్రాంతములో తొలగించాలని కోరారు.

ఆచరణలో ఈ మద్యనిషేధము నేడెంతో లోపభూయిష్టంగా వున్నదో, ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో శ్రీ తెన్నేటి విశ్వనాథం పేర్కొని "ఆంధ్రలో కేవలం గొంగళిపురాయి తయారీ ఒక కుటీరపరిశ్రమగా రూపొందింది. ఇక యీనిషేధాన్ని అమలుచేసే అధికారులూ, సిబ్బందియొక్క అవినీతి చెప్పనేలక్కరలేదు" అన్నారు. ఈ వాడు ఎందరో అమాయకులైన స్త్రీలను కూడా అరెస్టుచేసి, వారు కాపరాలను గంపల్లో తీసుకుపోయారనే ఆరోపణ చేసి జుల్మానాలు వేస్తున్నారు. ఆయన యింకా యిలా చెప్పారు: "ఈ మద్యనిషేదం విషయంలో రోగంకన్న చికిత్సయే చెడ్డగా పరిణమిస్తున్నది. ప్రధాని శ్రీ నెహ్రూకూడ అవసరమైతే పద్ధతి మార్చాలి" అన్నారు. "ఆ మాటలను మన ప్రభుత్వం గుర్తించడం అవసరం. ఢిల్లీలోకిమల్లే యిక్కడకూడా [ఆంధ్రలో] వారానికి ఓరోజు నిషేధం అమలుచేస్తే మేలు. దీనివ్వారా అవినీతిపరుల జేబులోకి పోయే డబ్బు ప్రభుత్వ బొక్కసంలోకి వస్తుంది. అవినీతినికూడా యిది తొలగిస్తుంది."

చర్చను ప్రారంభించిన శ్రీ ధర్మభిక్షం, మంత్రిగారి ఉపన్యాసాలలోని అనేకభాగాలను ఉదహరిస్తూ "అన్ని మతాలు, మహాపురుషులూ యీ నిషేధాన్ని బోధచేసినా, ప్రపంచ వ్యాప్తంగా తాగుడు అంటే మనిషికి ఎంతో ఇష్టమో, అది ఎంత ప్రచారంలో వుందో గమనించాలని కోరారు. ఆయన యిలా అన్నారు.

"ఆంధ్రలో మద్యనిషేధంవల్ల సాలీనా 15 కోట్లు నష్టంవస్తున్నదీ అంటే యీ రెండు ప్రణాళికల కాలంలోను మొత్తం 150 కోట్లు రాష్ట్రం పోగొట్టుకున్నదన్నమాట. మరి యిదే గనుక వుంటే అభివృద్ధి పథకాలకు వినియోగించేవారం. అంతేగాక పన్నులను కూడా యిప్పుడు పెంచిన మేరకు పెంచాల్సిన అగత్యం లేకపోయేది. పైగా వాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులు, యితర పథకాలు సైతం ఎంతో సుళువుగా నిర్వహించే వారం."

శ్రీ ధరభిక్షంగారు, రామమూర్తి కమిటీని ఉదహరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల సైజం యితర రాష్ట్రాల ప్రజలకు విరుద్ధమైనదని వారు చెప్పారన్నారు. అంతేగాక 'తాటి' కల్లులో సారాయిపాళ్లు ఎక్కువ కావనికూడా రామమూర్తి కమిటీ చెప్పిందన్నారు. అంచేత మద్యనిషేధాన్ని ఎత్తివేయమని కోరారు.

శ్రీ నరసప్ప (కాం): పంజీకరెడ్డి నాయకత్వాన యీ మద్యనిషేధాన్ని తెలంగాణాలో కూడా ప్రవేశపెట్టాలన్నారు. శ్రీ రామారావు (కాం) కూడ తెలంగాణాకు దీనివిస్తరింపజేయాలనే కోరారు.

తరిగి యీ మద్యనిషేధం విషయం ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఉద్ధృతంగా తెచ్చారు. వారిప్రశ్నకు మంత్రి శ్రీ అప్పారావు యిలా జవాబు చెప్పారు:

1961 సెప్టెంబరులో రెండోసారి సమీక్షించిన కేంద్ర మద్యనిషేధ సంఘంయొక్క సూచనలను కేంద్రం నుంచి రోజుయి వ్యవహారాలశాఖ మాకు పంపించింది. వారి సూచనలు ఆయన పేర్కొన్న విధంగా యిలా వున్నాయి: పూర్తి మద్యనిషేధానికి ఒకగట్టి పథకం వేయడం, పొరుగురాష్ట్రాల సరిహద్దులలో కూడా యీ నిషేధం పదిమైళ్ల ప్రాంతం వరకూ అమలుజరిపేటట్లు చూడటం, గంజాయి, భంగూ వైద్యపయోగాలకు గాక యితరత్రాకు వాడకుండా చూడటం; అలాగే పారాయి వంటి ద్రవ్యాల అవసరమున్న సంగతులు, విలాసవస్తువులు మున్నగువాటికి లభించే కోటాను దుర్వినియోగం చేయకుండా చేసే ఒక కమిటీని వేయడం, ప్రజలలో మద్యనిషేధాన్ని ప్రచారం చేయడం మొదలగునవి ఆ సంఘం సూచించింది. దీనికి రాష్ట్రానికి వర్తించిన మేరకు త్వరలోనే కేంద్రానికి రాష్ట్రం సమాధానం పంపుతుందని మంత్రి చెప్పారు.

పారాను ప్రస్తుతం అమ్ముతున్నట్లు కేవలం సహకార సంస్థలద్వారానే గాక 'పాట'కు కూడా యిచ్చి పనే విషయం ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ అప్పారావు శ్రీ వీరభద్రగౌడకు సమాధానం చెప్పారు.

38 మంది మరణం

ఫ్రాన్సులో ఘోరమైన రైలు ప్రమాదం

డిజాన్ (ఫ్రాన్సు), జూలై 24: పారిస్‌నుంచి మార్సెయిల్స్‌కు వెడుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు బండి ఈ సమీపంలో ఘోర ప్రమాదానికిలోనైంది. 38మంది మృతిచెందారు. 52మందిగాయపడ్డారు. ఒక పుష్కరం ఈ మధ్య ఇంతపెద్ద ప్రమాదం ఈ దేశంలో జరగలేదు.

ఈ ఎక్స్‌ప్రెస్ బండిలోని 5 కోచీలు పట్టాలు తప్పిపోయాయి. వీటిలో ఒకటి పంటేల తాటూకు పిటగోడ మీదుగా 160 అడుగులు క్రిందికి పడిపోయింది.

చిత్తూరు ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ విశ్వనాథరెడ్డి నామినేషన్

చిత్తూరు, జూలై 23: లోకసభకు చిత్తూరు నియోజకవర్గంనుండి జరిగే ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ టి. ఎస్. విశ్వనాథరెడ్డి నేడు అభ్యర్థిత్వ పత్రాన్ని దాఖలు చేశారు. రిటర్నింగు ఎన్. రాధాకృష్ణయ్య, గోపాలకృష్ణ సుప్తగార్లు ప్రతిపాదకులు.

ఓరాన్‌లో ప్రేలుళ్ళు

ఆల్జీర్స్, జులై 24: ఆల్జీర్స్‌లో గతరాత్రి జరిగిన కాల్పులలో కనీసం నలుగురు యూరోపియనులు మరణించారని, మరి ముగ్గురు గాయపడ్డారని తెలుస్తున్నది.

ఓరాన్‌లో కూడా రాత్రి కాల్పులు ప్రేలుళ్ళు వినవచ్చినవి.

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక. భారతులను వారి స్వంతి బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
కోటఉరట్ల	విశాఖపట్నం
పందివెలుగు	గుంటూరు

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

అడ్వాన్సు పొందండి

300, 600 లు 1200లు॥, 50న.పై. 1 రూ॥, 2 రూ॥వొప్పున ఎలిలోజా, రెండు యేండ్లలో తిరిగివెల్లించు వడ్డీలిపై పొందండి.
SUJATA (Pri) LTD.,
40 Qutab Road, DELHI.

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పశువులను 1962-63 సం॥లో సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు 24-8-1962 తేదీ సాయంత్రం 3 గంటలవరకు కోరబడుచున్నవి. అదేదినము సాయంత్రము 4 గంటలకు డైరెక్టరేటులో టెండర్లు తెరువబడును.

డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు-4 ఆఫీసునుండి టెండరు పరకములను దరఖాస్తులద్వారా పొందవచ్చును. సదరు టెండర్లు పై ఉదహరించిన నిర్ణీతకాలములో ఈ దిగువ నుదహరించిన ఆఫీసుకు కవరు పై "టెండర్లు" అని వ్రాసి పంపగోరబడుచున్నవి.

పశువుల వివరము: 1. ముర్రా జాతి గేదలు (బర్రెలు)
కావలసిన సంఖ్య: 106.

డైరెక్టర్,
అనిమల్ హస్బెండరీ డిపార్టుమెంటు,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-4.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటువారిచే నడుపబడు మద్రాసు సెంట్రల్ కేటరింగుసంస్థలకు, మరియు మద్రాసు డైనింగు కార్లకు 25-9-62 తేదీ నుండి ఒక సంవత్సర కాలమునకు పాలుసరఫరా చేయుటకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే మద్రాసు-3. వారిచేత సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి ఎర్నెస్టుసొమ్ము రు. 150.

టెండరుఫారములు జారీ చేయుటకు చివరి తేదీ: 10-8-62 మ॥ 3 గం॥
చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి ఎర్నెస్టు సొమ్ము చెల్లించుటకు చివరి తేదీ: 17-8-62 మ॥ 3 గం॥
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 22-8-62 మ॥ 3 గం॥
టెండర్లు తెరచు తేదీ: 24-8-62 మ॥ 3 గం॥

టెండరు ఫారములకు, ఫారం 1 టికి రు 5 స్వయంగా గాని లేక మనియార్డరు ద్వారామాత్రమే చీఫ్ క్యాషియరు, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి చెల్లించి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారి వద్దనుండి పొందవచ్చును (టెండరు ఫారములు ఇతరులకు తూర్పుకూడదు)

ఇతర వివరములను టెండరు ఫారములో చూచుకొనవచ్చును.

షరా మద్రాసు కేటరింగు యూనిట్ మరియు డైనింగు కార్లకు సరఫరా చేయబడు పాలువగైరా సొమ్ము అప్పుడే చెల్లించబడును. అయితే సమయమును బట్టి మార్పులు చేయవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు హెడ్ క్వార్టర్సు ఆఫీసు కమర్షియల్ కేటరింగు బ్రాంచి.

మద్రాసు-3, 17-7-62

ఫిలింస్ డివిజన్

ప్రదర్శనములు
పిల్లల థియేటరు, మౌంట్ రోడ్.
1962 జూలై 23 నుండి 26 వరకు రోజూ పా॥ 6 గం॥కు
ప్రోగ్రాము:
సిటడెల్ ఆఫ్ పిథ్రలీ, అగ్నిపెజింగ్ ఫగ్ అవుట్ పుట్, పెయింట్ & పెంటో, ఎన్యూ హూ రైజెస్, స్పేస్ & నేస్ (కలర్ కార్టూన్) మరియు నేటి భారత వార్తాచిత్రములు.
ప్రవేశ రుసుము: రు 0-25 న.పై.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

మద్రాసు సమీపమందలి పల్లావరము వద్ద కంకర రాళ్ళు మరియు బండరాళ్ళు సరఫరా చేయుటకు చీఫ్ ఇంజనీరు, టాంక్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు, మద్రాసు-9 వారిచేత 1962 ఆగస్టు 1 వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 6 లక్షలు. ఇతర వివరములు కావలసినవారు 1962 జూలై 28 వ తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడ గోరడమైనది.
DA-208(14)/62.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యుచ్ఛక్తి శాఖ

తుంగభద్ర - నెల్లూరు హైడ్రో థర్మల్ పథకం, నెల్లూరువద్ద 30 మి॥ వా॥ ల థర్మల్ స్టేషన్

పవర్ హౌసు బిల్డింగు సూపర్ స్ట్రక్చర్‌లో ఆర్. సి. సి. నిర్మాణానికి టెండర్లు
స్పెసిఫికేషన్ నెం. సి. 64/టి.బి.యస్.యల్. 4/62
టెండర్ల స్వీకరణ గడువు తేదీపొడిగింపు పైన తెలిపిన పని చేయడానికి టెండర్లు చేరవలసిన గడువు తేదీని 27-7-62 నుంచి 8-8-62 (సా॥ 3 గం.) వరకు పొడిగించారు. ఇకముందు టెండర్ల గడువు తేదీ పొడిగించడం జరుగదు.
స్పెషల్ ఆఫీసర్,
హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు, పరిశీలన
ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ,
బెల్లాంపిస్టా ఎదురుగా, ఖైరతాబాద్ పోస్టు
హైదరాబాద్, దక్కన్-4.
ఫోన్:32098 గ్రామ్స్: 'హైడ్రాలిక్స్'

డైరెక్టరేటు జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు & ట్రైనింగ్, న్యూఢిల్లీ

టెండరు నోటీసు

మద్రాసు సి.టి.బి. లోని ఇన్‌స్ట్రక్టర్లకు డ్యూయల్ డక్కులు, ఆఫీసు కుర్చీలు, వర్కు బెంచీలు, స్లిప్ రాక్‌లు, మేజాలు, స్టూలు, పైడ్ రాక్‌లు, నల్లబోర్డులు వగైరా క్రింను సామానులను సరఫరా చేయుటకు "ఫర్నిచరి" అని మీద వ్రాయబడిన సీలు వేయబడిన టెండర్లను డైరెక్టరీ జనరల్ వారిచేత 21-8-1962 వ తేదీ మ॥ 2 గంటల వరకు దాఖలుచేయ గోరడమైనది.
ఎస్టిమేటు సొమ్ము రు. 70,000/-
అదేరోజు సా॥ 3-30 గంటలకు హాజరగు టెండరుదార్లు సమక్షమున టెండర్లు తెరువబడును. ముగింపు తేదీ, వేళకు పిదప వచ్చు టెండర్లు అంగీకరించబడవు. పూర్తి స్పెసిఫికేషనులు, షరతులతో గూడిన టెండరు ఫారములను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రేయినింగు, డైరెక్టరేటు జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు మరియు ట్రేనింగు, 18, గురుద్వారా, రాకబ్‌గంజ్ రోడ్, న్యూఢిల్లీ వారికి దరఖాస్తు చేసి ఉచితంగా పొందవచ్చును. డ్రాయింగులను డైరెక్టరీ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు, సూంట్ రోడ్, మద్రాసు వద్దగాని లేక ప్రిన్సిపాల్, ఐ. టి. ఐ., గిండీ, మద్రాసువద్ద గానిచూడవచ్చు లేక రు. 15 (తిరుగ ఇవ్వబడును) చెల్లించి టెండరు ఫారములతో కూడా పొందవచ్చును. డ్రాయింగుల ఖరీదుకై సమీప ట్రెజరీలో 'LII - Misc. Misc, (Central)" వారి ఖాతాకు డిపాజిటు చేయించి, దరఖాస్తుతో జాబితా ఒరిజనల్ చలానాసరసీదుకు జతపర్చి పంపవలెను.
DA-734(6)/62.

1958 వ సంవత్సరం దరిమిలా శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం (చిలకలూరిపేట) వారికి ధర్మ మొసగిన దాతల జాబితా.

			రూ॥లు
1	శ్రీ	రామమల్లు కన్నయ్యగారు	చిలకలూరిపేట 5000/-
2	"	లేటు (గంధి చెంక లేళ్ళర్లుగారి భార్య పీరత్తమ్మగారు	చిలకలూరిపేట 6000/-
3	"	రామమల్లు రామసుబ్బయ్యగారు	చిలకలూరిపేట 200/-
4	"	(గంధి చిన లక్ష్మయ్య కుమార్లు రాఘవయ్యగారు	చిలకలూరిపేట 3700/-
5	"	(గంధి అప్పారావుగారు	చిలకలూరిపేట 500/-
6	"	కోట లింగయ్యగారు	పర్సరావుపేట 200/-
7	"	గోరంట్ల రత్తయ్యగారు	అన్నంభొట్లవారిపాలెం 200/-
8	"	బొగరపు వెంకయ్యగారు	ఉప్పులపాడు 200/-
9	"	కూనిశెట్టిపూర్ణచంద్రరావుగారు	సంబెపూడి 500/-
10	"	తల్లం వీరయ్యగారు	గుంటూరు 200/-
11.	"	బొబ్బాల వెంకటేశ్వర్లుగారు	అన్నంబొట్లవారిపాలెం 1116/-
12	"	కుందుర్తి వేదాద్రి తిమ్మనరసింహం	ఏరుబాడు 558/-
13	"	కంచిబొట్ల సుబ్రహ్మణ్యంగారు	ఏరుబాడు 558/-
14	"	కామిశెట్టి విశ్వనాథంగారు	పసుమర్రు 1116/-
15	"	కొమవ యల్లమందయ్యగారు	గోరంట్లవారిపాలెం 558/-
16.	"	నాగభైరు చలసయ్యగారు	నాగభైరువారిపాలెం 200/-
17	"	కంటేటి కృష్ణమూర్తిగారు	ఏరుబాడు 500/-
18	"	కొప్పరపూరి శ్రీరాములు గారి కుమార్లు కోటేశ్వరరావు అండ్ బ్రదర్సు	గుంటూరు 1116/-
19	"	కొమవ హనుమయ్యగారు	గోరంట్లవారిపాలెం 558/-
20	"	గుండబోలు హనుమంతరావు	చిలకలూరిపేట 1116/-
21.	"	అంబటిపూడి వెంకటేశ్వర్లుగారు	ఏరుబాడు 500/-
22	"	అంబటిపూడి సత్యన్నారాయణ	ఏరుబాడు 500/-
23	"	అంబటిపూడి అంజనేయులు	ఏరుబాడు 200/-
24.	"	సోమేపల్లి రాధాకృష్ణమూర్తి	అన్నంబొట్లవారిపాలెం 500/-
25	"	కూనం పున్నయ్యగారి దత్తపుత్రుడు చిన్నబ్బాయిగారు	చిలకలూరిపేట 1116/-

పైవిధముగానే మా సంఘమునకు విరాళములిచ్చి మా సంఘమును జయప్రదముగా జేసిన ప్రార్థన. దురిశెట్టిపాటి సత్యనారాయణాచార్యులు, ప్రెసిడెంటు, రామమల్లు కన్నయ్య, సెక్రటరీ. (శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం (చిలకలూరిపేట)

రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇటీవల గుంటూరు వచ్చినప్పుడు పత్రికాసభలో ప్రసంగిస్తున్న చిత్రం

క్రీడారంగం

పాక్ హాకీ జట్టుపై కెన్యాటీము విజయం

కైరో, జూలై 23:

పాకిస్తాన్ హాకీ జట్టును కెన్యాజట్టు నేడిక్కడ ఒకేఒక గోలుతో ఓడించి ప్రపంచ హాకీ వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించింది.

పాకిస్తానీలు ప్రస్తుతం ఆసియా, ప్రపంచం (ఒలింపిక్) హాకీ ఛాంపియనులు.

జకార్తాలో జరిగే నూపాంతంలో జరుగనున్న ఆసియా క్రీడోత్సవంలో ఈ పాకిస్తాన్ హాకీజట్టు పాల్గొనబోతున్నది.

వేలము ప్రకటన

నెం. 3926/DW/62-63/9-7-62

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునది యేమనగా సుమారు (36500) ఘనపుటడుగుల రాండు కలప (45800) ఘనపుటడుగుల సవ్వముకాని రాండు కలప (7000) ఘనపుటడుగుల టేకు సైజు-పరాట మరియు (Sawdust) రంపపు పొడి - గవర్నమెంటు టింబరుడిపో జన్నారుమరియు మంచిర్యాలలో తేది 27-7-62 నుండి 30-7-1962 మొదటి దినము మధ్యాహ్నము రెండు గంటలనుండి యితర దినములలో ఉదయము మిద్దిగంటలనుండి వేలము ప్రారంభింపబడును.

ఇతర నిబంధనలు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు కొర్యాలయము, మంచిర్యాల నుండి మరియు గవర్నమెంటు టింబరు డిపో ఆఫీసు, జన్నారము, ఆదిలాబాదు జిల్లా నుండి తెలుసుకొనవచ్చును.

పి. వి. రమణ,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
మంచిర్యాల డివిజన్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటు వారిచే నడుపబడుచున్న కేటరింగు ఎస్టాబ్లిష్‌మెంట్లకు 1-9-1962 వ తేదీనుండి 6 నెలల కాలము శుద్ధి చేసిన శిసమగూరా సప్లయి చేయుటకై సీలు వేసిన టెండర్లను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు) దక్షిణరైల్వే, మద్రాసు-3, వారిచే కోరబడుచున్నవి.

టెండరు ఫారము ఒకటికి రు 5/- వంతున పుచ్చుకొని ఫారములు అమ్ముటకు ఆఖరు తేదీ 30-7-1962 మ॥ 3 గంటలవరకు.

ఎర్నెస్టు సొమ్ము రు 2300 చెల్లించుటకు ఆఖరు తేదీ 3-8-1962 మ॥ 3 గంటలవరకు.

టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ 6-8-1962 మ॥ 3 గం॥వరకు.

టెండర్లు తెరచు తేదీ 7-8-1962 మ॥ 3 గం॥ వరకు.

టెండరు ఫారముల ఖరీదు, ఎర్నెస్టు సొమ్ముక్రింద చేసే చెల్లింపులు రొఖముగా లేక మనియార్డరుద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి పంపవలెను. టెండరుఫారములు ఇతరులకుమార్పుకూడదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు-3 || 20-7-62.

గుంతకల్లు మున్సిపాలిటీ

టెండరు నోటీసు

1962-63 వ సంవత్సరమునకు పబ్లిక్ హెల్తు కాన్సర్వెన్సీ పశువులకు కావలసిన యీ క్రింద కవరచిన మేత వస్తువులకు సీలు వేసిన టెండర్లు సీలువడ మైనది. టెండరుదారుడు బహిర్గతపిటయునకు ఎదురు గాకనపరచిన ధరావత్తు సొమ్ము మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు ఫారమును ఉచితముగ పొంది, మున్సిపల్ కమీషనరుగారికి ఆఫీసులో నేది 6-8-62 సా॥ 4 గంటలలోగా చేరువట్లు టెండర్లను పంపవలెను. టెండరు కండిషన్లు మిగతా వివరములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

I. (a) తెల్లజొన్నచొప్ప
(b) పచ్చజొన్నచొప్ప
(c) వేరుశెనగ పొట్టు
ధరావత్తు రూ. న.పై 10-00

II. (a) గానుక చెక్క
(b) పత్తిగింజలు
10-00

(సం) యస్. పి. రంగనాయకులు,
కమీషనరు.

పాకిస్తాన్ హాకీ జట్టు ఆడిన మ్యాచులు: 1960 రోమ్ ఒలింపిక్స్‌లో ఆర్. కృష్ణన్, రాయ్ ఎమర్సన్‌లు (ఆస్ట్రేలియా) ఒ నూ శా (మెల్బోర్న్), సంటా సాలను (స్పెయిన్) 6-8, 8-6, 6-2, 9-7 గేముల తేడాతో ఓడించారు.

గిడుగు రామమూర్తి శతజయంతి

రాష్ట్రఅకాడమీ నిర్ణయం

ఈఏడు తిక్కన, శ్రీనాథ పదకోశాల ప్రచురణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22: స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులుగారి శతజయంతిని జరపాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిశ్చయించింది.

అకాడమీ సాధారణసభ, కార్యనిర్వాహకమండలి జూలై 16, 17 తేదీలలో కేంద్ర సమాచార శాఖమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన సమావేశమైనాయి.

శాస్త్రీయ పద్ధతులలో తెలుగులో సమగ్రమైన కొత్తకోశమును తయారు చేయడము అకాడమీ లక్ష్యమని కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు చెప్పారు. ఇందునిమిత్తము సన్నాయనుండి తెలుగు సాహిత్యములో స్వర్ణయుగమువరకు ప్రాచీన సాహిత్య పదకోశములు అవసరము. 1961 లో సన్నయ పదకోశము, 1962 లో నన్నెచోడ పదకోశము విడుదల అయ్యాయి. ఈ సంవత్సరము తిక్కన, శ్రీనాథుల పదకోశమును తయారుచేసి ప్రచురించాలని అకాడమీ నిశ్చయించింది.

మూండలికోలు. వ్యవసాయ వృత్తి పదకోశము ప్రచురణ పూర్తి అయింది. 1962-63 లో చేతి, వాస్తుకు సంబంధించిన పదకోశము ప్రచురించదలచారు.

ఆంధ్ర భాగవతము (ప్రామాణిక గ్రంథము ప్రచురణ జరుగుతోంది. ఈ సందర్భములో రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో శేకరించిన తాళపత్ర ప్రతుల పరిశీలన ముగిసింది. 4 వేల కొత్త తాళాలు పున్నట్లు వెల్లడి అవటమే గాక వివిధ స్థలాంధాలలో 10 కొత్త పద్యాలు దొరికాయి. ఈ సంవత్సరాంతమునకు దీనిముద్రణ పూర్తి కావచ్చును.

మెకెంజీ కైఫీయత్‌లు, బ్రాహ్మణిక రికార్డులు, లేఖలను 266 సంపుటాలుగా పున్నవానిని మరల కాపీ చేయాలని అకాడమీ నిశ్చయించింది. భాష, చరిత్ర పరిశోధకులకు ఇది చాలా ఉపయోగపడగలదని భావించబడుతోంది.

భాష సమైక్యతను పెంపొందించే నిమిత్తము ఇమాజేపాస్ హౌస్వన్ రచించిన ఉర్దూ బహితాకా ఇతిహాసను తెలుగులో ప్రచురించాలని 15 మంచి ఉర్దూ కథలను తెలుగులోనూ 20 తెలుగు కథలను ఉర్దూలోనూ ప్రచురణకు అకాడమీ పూనుకున్నట్లు శ్రీ దేవులపల్లి రామానుజరావు చెప్పారు.

మద్రాస్‌లో రష్యా సాంస్కృతిక బృందం

మద్రాస్, జూలై 22: కళాకారులు కవులు శిల్పులుగల 12 మంది రష్యన్ సాంస్కృతిక పర్యటన బృందం మద్రాసుకు సింగపూర్ నుంచి వచ్చిన సందర్భంలో వారికి సోవియట్ భారత సాంస్కృతిక సంఘంవారు స్వాగతి సత్కారం జరిపారు. ఈ బృందం నాయకురాలు శ్రీమతి కారిబోరా మరీనా "రష్యాలో భారతీయులంటే మంచి గౌరవమున్నదని యిలాంటి పర్యటన బృందాలు సాంస్కృతికమైన సత్సంబంధాలకు ఎమో మేలు చేస్తాయని చెప్పారు.

6 గురి మృతి

ధన్‌బాద్, జూలై 22: ఇనుటికి సమీపంలోని సిటావలా కొలరీ కప్పుకొంతిభాగం కూలిపోవటంతో గత శుక్రవారం 6 గురు గనికి కార్మికులు మరణించారు. ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలాయని అధికారులిచ్చిన తెలుస్తున్నది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 23:

వెండి రెడి	రు.	213.70
బంగారం రెడి	రు.	125.75
వడ్డీ	రు.	97.75

రాష్ట్రవార్తలు

గుంటూరులో మాంటిసోరి స్కూలు

గుంటూరు, జూలై 20: ఇక్కడ బ్రాడీపేటలో బాలానంద కేంద్రంవారు స్థాపించిన మాంటిస్సోరి పాఠశాల: గత 13 వ తేదీన ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమీషనర్ శ్రీ బి. సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. ఎన్. ఆర్. పంతులు ఆహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ పి. ఆదినారాయణ మాట్లాడుతూ యీ మాంటిస్సోరి స్కూలు అభివృద్ధికి అవసరమైన సహాయం చేస్తానన్నారు. బాలబాలికల వినోద కార్యక్రమానంతరం కార్యదర్శి శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఒంగోలులో మంచినీటికి కటకట

ఒంగోలు, జూలై 19: ఇక్కడ వర్షాలు పడనందున పట్టణ ప్రజలు ఈ ఏడాది కూడా మంచినీటికి కటకట పడుతున్నారు. చాలా బావులు, మంచినీటి సప్లయికి ప్రధానమైనవి ఉంటున్న రంగారావు చెరువు ఎండిపోయాయి. గుండ్లకమ్మ నదినుండి నీటి సప్లయిని అత్యావశ్యకంగా ఏర్పాటు చేసినందున కొంచెము మేలయింది. రైల్వే పైపుల నీళ్లు తీసుకోకుండా రైల్వే అధికారులు చర్య తీసుకున్నందువల్ల రైలు స్టేషన్ ప్రాంత ప్రజలు చాలా కష్టపడుతున్నారు. నీటి సరఫరా పరిస్థితి మెరుగు పరచేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు. (స్వ. వి)

శ్రీ టి. ఎస్. రామారావుకు తేనీటి విందు

గుంటూరు, జూలై 19: దక్షిణ సర్కారు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి నూతనంగా ఎన్నుకోబడిన శ్రీ టి. ఎస్. రామారావు గౌరవార్థం దండయ్య వంతులు హోటలో తేనీటి విందు చేశారు. తదనంతరం శ్రీ ఏకా ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు డా. డి. జగన్నాథరెడ్డి, జాఫూడి యజ్ఞనారాయణ, వి. ఉమామహేశ్వరరావు ప్రభృతులు శ్రీ రామారావును అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీ రామారావు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతను తెలిపారు.

పిల్లలగోల: తలిదండ్రుల నిస్పృహ

ముగండ, జూలై 13: పాఠ్య పుస్తకాలకై ప్రాథమిక పాఠశాలల బాలుర తలిదండ్రులు సమితుల కార్యాలయాల చుట్టూ తిరిగి పుస్తకాలు లభించక ఇళ్లకు నిస్పృహతో వెళ్లుతున్నారు. పిల్లలు యిదేమీ పట్టించుకోకుండా పుస్తకాలకై గోల చేస్తూండటంతో తలిదండ్రులు విసిగిపోయి ఒకటవ తరగతి మొదలు స్కూలుఫైనల్ వరకు పాఠ్య పుస్తకాలు సంపాదించటమంటే తలప్రాణం తోకకు వస్తూంది అని నిస్పృహగా మాట్లాడుతున్నారు.

పంచాయితీ సమితుల ద్వారా గాక ప్రాంతం వారీగా పుస్తకాలు లభించేటట్లు చేయిస్తే ప్రజలందరికీ పాఠ్య పుస్తకాలు లభించవచ్చని ప్రజలు భావిస్తున్నారు. (స్వ. వి)

పాఠ్యపుస్తకాల కరువు

రాజంపేట, జూలై 20: పాఠశాలలు తెరచి 40 రోజులు కావస్తున్నా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పని గట్టుకొని కడపకు, రాజంపేటకు తిరిగినా పాఠ్యపుస్తకాలు దొరకక నిరాశతో తిరిగి పోతున్నారు. ఏ గ్రంథాలు ఎప్పుడు లభించగలవో, ఏ కంపెనీవారు వెచ్చలేక పోతున్నారు. కడపలో పుస్తకాల వ్యాపారులు పాఠ్య గ్రంథాలు దాచిపెట్టి, వారి అభిమానులకు మాత్రమే అమ్ముతున్నారు. వెంటనే అధికారులు పాఠ్యగ్రంథాలు అందరికీ అందుబాటులో ఉండేట్లు చూడాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు. (స్వ. వి)

ఆయుర్వేద కళాశాల విద్యార్థి యూనియన్

గుంటూరు, జూలై 19: శ్రీ రావి మోహన ఆయుర్వేద కళాశాల విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డా. శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిమాట్లాడుతూ, ఆయుర్వేద విద్యార్థుల పాఠ్యప్రణాళిక యిదమిత్థమని ఇంతవరకు నిర్ణయం కాకపోవటము శోచనీయం మన్నారు. శ్రీ వావిలాల సోమయాజులు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. రంగాచార్య, శ్రీ దీక్షిత్‌గార్లు ప్రసంగించిన తరువాత కార్యదర్శి శ్రీ డి. ఎ. ఆచార్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

కాస్మోపోలిటన్ క్లబ్

రాజమండ్రి, జూలై 17: రాజమండ్రి కాస్మోపోలిటన్ క్లబ్బు వార్షిక సమావేశం ఆదివారంనాడు శ్రీ అవధరాల రామారావు అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ పుత్తా వెంకటరాజు సమర్పించిన వార్షిక నివేదిక ఆమోదింపబడినది.

ఈ క్రింది నూతన పాలకవర్గము ఎన్నుకోబడినది:

శ్రీ వాడ్రేవు దాసిరాజు (న్యాయవాది సంఘాధ్యక్షులు)—అధ్యక్షుడు, శ్రీ హెచ్. వి. చౌహాన్ (ఉపాధ్యక్షుడు), శ్రీ హెచ్. వి. వి. శర్మ (కార్యదర్శి), శ్రీ పి. మృత్యుంజయరావు (సహ కార్యదర్శి), శ్రీయుతులు తమ్మినీడి సుబ్బారావు, పి. కామేశ్వరరావు, కె. శ్రీరామచంద్రమూర్తి, ఎం. వి. లక్ష్మణరావు, బి. వెంకటేశ్వరరావు, తంగిరాల రామశేషు, దేవరపల్లి సుబ్బారావు. ఎం. బి. కె. మూర్తి వి. నీలాచలం, వారణాశి గోపాలకృష్ణరావు, వెల్వా వెంకటరాజు, దామెర్ల వెంకటరావు (సభ్యులు). (స్వ. వి)

వీడ్కోలు

గుంటకల్లు, జూలై 20: స్థానిక రవి కళా నికేతన్ అధ్యక్షుడుగా ఉంటున్న మున్సిపల్ మేనేజరు శ్రీ ఎ. నరసింగరావు శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా గత ఆదివారం కళానికేతన్ కళాకారులు శ్రీ నరసింగరావు గౌరవార్థం తేనీటివిందు జరిపి వీడ్కోలు చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, జూలై 25

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని: సుదర్శనాష్టకం 6.55 కార్యక్రమ వివరణ 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 పద్మా గోపాలకృష్ణన్ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ:

మ॥ 11.40 ఉన్నతి పాఠశాలలకు 12-10 ఉన్నతి పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం: శ్రీమతుల కార్యక్రమం 1-30 సి. ఎస్. రామలింగం: సితార్ 2-00 బి పలె 2 10 ఉ. వా. 2-20 బి పలె 2-30 వాతావరణ సూచన,

సా॥ 6-00 జాతీయ ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 కన్నడ కోతలకు 7-15 డాన్స్ ప్రదర్శన: తెలుగూకాకి ప్రేమ్ సాహిత్య 7-30 శ్రోతలకోసం పాటలు 8-00 వాతావరణ (విజయవాడ నుండి రిలే) 8-40 అలుల్ కరీంఖాన్: శాస్త్రీయ సంగీత 9-15 ఉర్దూలో వార్తలు 9-30 న్యూఢిల్లీ రిలే 9-45 సుగం సంగీత 10-00 సుశీలా మిశ్రా: సుబద్ధ సంగీత 10-10 సి. ఎస్. రామలింగం: సితార్ 10-30 ప్రసారసమాప్తి

హైదరాబాద్ (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె

(49.02 మీటర్లు)

8-00 ఎ పలె

(42.02 మీటర్లు)

మ॥ 11 40 ఎ పలె 12-10 సంగీత పాఠం 12 30 ఎ పలె 2-00 ఎస్వీ గోపాలకృష్ణన్ 2-30 వాతావరణ సూచన,

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ పలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ పలె 9-15 రవీంద్ర సంగీతము 9-30 ఎ పలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార తరంగిణి, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ పలె, 8-15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతము, 11-40 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 ఎన్. కేశ: వేణువు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 చల్లపల్లి కృష్ణమూర్తి, 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 పొన్నూరిల్లు పాటలు: బాలగేయాలు, 7-40 విరామ సంగీతం, 7-45 లలిత సంగీతం, 8-00 విశ్రమశర్మ: నాటిక: కాటూరి వెంకటేశ్వరరావు, 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 9-15 లలిత సంగీతం: ఆర్. బాలసరస్వతి దేవి, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-45 అన్నమాచార్యుల కృతులు: 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 తుది ప్పాడల్ నలో 7 వాద్య సంగీతం 7-10 చేటికార్యక్రమ వివరణ 7-15 తి. వా. 7-30 ఆలత్తూర్ సోదరులు 8 మధుర గీతం.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలలకు 1 కెణులగం: స్త్రీలకు (తిరుచ్చినుండి రిలే) 1.30 జానపదగీతి 1.40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా. 2-10 ఉన్నతి పాఠశాలలకు 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఆర్. జయలక్ష్మి: వీణ 6-05 ప్రాంతీయ కేయిదిగర్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వా. 7-30 రాజ్యసభ్యేటం 7-45 పద్మజాటిక (తమిళము) తిరుచ్చినుండి రిలే 8 ఎమ్. ఎస్. సుందర వరదన్ 8-30 బి పలె 9 భక్తి సంగీతం: 9-30 పదజావళి: టి. బృంద, టి. ముక్త 9-45 కె. పి. అరుణాచలం: నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస

ఈజిప్టు రాజరికం రక్షణకు బ్రిటన్ చేసిన ప్రయత్నం

నాసర్ వెల్లడి: అంతా అసత్యమని అప్పటి బ్రిటిష్ ప్రధాని ఈడెన్ ఖండన

కైరో, జూలై 23: ఈజిప్టులో చరిత్రాత్మకం ఫారూక్ రాజును దించి రిపబ్లికు ప్రకటించటానికి సైన్యాధికారుల విప్లవం జరిగినప్పుడు బ్రిటన్ ఈజిప్టు రాజరికాన్ని రక్షించటానికి ప్రయత్నించిందని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నేడిక్కడ బహిరంగమైన సమావేశంలో వెల్లడించారు.

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా జరిగిన మహాసభలో ప్రసంగిస్తూ (రిపబ్లిక్ దినోత్సవ వారికోత్సవం జూలై 23న నేడీవ రోజు జరుగుతుంది) శ్రీ నాసర్ ఇలా అన్నారు:

"విప్లవం జరిగిన నాలుగో జూలుకు విప్లవకారులకు బ్రిటన్ నుండి ఒక హెచ్చరిక అందింది. అందులో ఈజిప్టు రాజరికం బోలికి పోరాదనీ, పొద్దుటి నుండీ సాయంత్రంవరకూ కర్ఫ్యూ విధించాలనీ, విదేశీయులకుగానీ, వారి ఆస్తులకుగానీ నష్టం కలిగితే అందుకు అధికారులే బాధ్యులై వహించాల్సి ఉంటుందనీ బ్రిటన్ హెచ్చరించింది. ఈ హెచ్చరికను మనం తిరస్కరించాం. విప్లవం సాగిపోయింది.

(మిన్నుముట్టేటు హర్షధ్వానాలు)

'జూలై 26 వ తేదీనో, 27 వ తేదీనో బ్రిటన్ హెచ్చరిక అందింది. అంటే విప్లవం జరిగిన మూడు నాలుగు రోజులకు. అని శ్రీ నాసర్ అన్నారు. రాజు ఫారూక్‌ను జూలై 27 వ తేదీన పంపించి వేయటం జరిగింది.

'గత పది సంవత్సరాలుగా జరిగిన సంఘటనలకు నేను విచారించటంలేదు. సామ్రాజ్యవాదులనూ, వారి ఏజెంట్లనూ నాశనం చేయటంలో మనం విజయం సాధించాం. ఈనాడు నూదిమండి రాకెట్ వరకూ మనమే తయారు చేసుకుంటున్నాం. మన రాకెట్ల తయారీని నేను చూశాను. రేపుజరిగే విన్యాసాలలో మీరూ ప్రత్యక్షంగా వాటిని చూస్తారు. నిన్న ఈ జెట్ నాలుగు రాకెట్లను ప్రేల్చింది. రాకెట్లు నిర్మించిన శాస్త్రజ్ఞులు ఈజిప్షియన్లు. జెట్ విమానాల నిర్మాణ కర్మాగారానికి ఐదు వారంనాడు ప్రారంభోత్సవం చేస్తున్నాం' అని శ్రీ నాసర్ అన్నారు.

సిరియా వేరుబాటు విషయం ప్రస్తావించి 'తిరిగి 1958 నాటి పరిస్థితి వస్తే సిరియాతో ఐక్యత కంగీకరించగలవని శ్రీ నాసర్ అన్నారు.

బ్రిటన్ ఖండన

పబ్లిక్ క్షేత్రం ఈజిప్టులో జరిగిన సైనిక విప్లవసందర్భంగా రాజరికాన్ని నిలబెట్టటానికి బ్రిటన్ ప్రయత్నించిందనీ, హెచ్చరిక పంపిందనీ అన్నాడు నాసర్ చేసిన ఆరోపణను అప్పట్లో బ్రిటన్ ప్రధానిగా ఉన్న సర్ ఆంథోనీ ఈడెన్, అప్పట్లో ఈజిప్టులో ఆంగ్ల రాయబారిగా ఉన్న సర్ రాల్ఫ్ స్టీవన్‌సన్‌లు ఖండించారు.





అందచందాల

ఉషా

టేబిలు ఫ్యాన్

ప్రొగ్రెసివ్ స్టీములైను గార్డు.

పేర్వేరు రంగులలో దొరకును.

ఉషా కే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

ఏజంట్లు: మెసర్సు. ఉషా సేల్సు ప్రైవేటు లిమిటెడ్, 20, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

నందికొండలో ప్రధాని నెహ్రూను బహుమానంగా మైదానపట్టు దీ. పంజరంలో వుంచి భద్రంగా ప్రధాని ఢిల్లీకి తీసుకువెళ్లారు.



న్యాయాధీశ్వరానికి మేజిస్ట్రేటు న్యాయస్థానంలో ఇప్పుడు గడియారాల కుంభకోణం కేసు విచారణ జరుగుతున్నది. ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యాలలో మొదటి వ్యక్తి వేగు ఉషా ఆద్వానీ

ప్రాచీన చిత్రకళకు నూతన జీవం పోస్తున్న వ్యక్తి-బాపు

డా॥ బూర్గుల ప్రశంస: హైదరాబాదులో ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని చిత్రాల ప్రదర్శన

హైదరాబాద్ జూలై 22: ప్రాచీన కళను విమర్శించకుండా; దానిలోని సొగసులను తీర్చిదిద్దుతూ చిత్రకళకు నూతన జీవము పోస్తున్నారు. చిత్రకళలో క్రొత్త బాటను ఏర్పరచారు. ప్రగతిని కల్పించే యువతీ, యువకులు ఈ బాటలో పయనిస్తారనే విశ్వసిస్తున్నాను అని ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ బాపును ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు ప్రస్తుతించారు.

చిత్రకళా ప్రాముఖ్యతను గుర్తించి, దీని అభివృద్ధికి ప్రభుత్వము, ప్రజలు సమన్వయముతో కృషి చేయవలసి వున్నదని రాష్ట్ర పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

నేడు స్థానిక వెంకట్రామారెడ్డి మహిళా కళాశాలలో నక్షత్ర సప్తకము ఏర్పాటు చేసిన 'బాపు చిత్రకళా ప్రదర్శన'ను శ్రీ రామకృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రారంభించారు.

ఆంధ్ర సచిత్రవారపత్రిక ముఖ్యపత్రికలలోని బాపుబొమ్మలను, శంకర్ గారి 'ఎప్పుడూ ఇంతే' ఈ ప్రదర్శనములో ఏర్పాటు చేశారు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు తమ ప్రసంగములో ఇలా అన్నారు: "ఈ ప్రదర్శనను ఒక్కరోజే వుంచుతున్నారు. కాని వారము రోజులైనా దీనిని వుంచాలి. 6, 7 సంవత్సరాలుగా వారపత్రికలలో బాపు బొమ్మలను చూస్తున్నాను. ఆనందిస్తున్నాను. ఆయన ఎల్లా వుంటారో చూడాలన్న అభిలాషతో వున్నాను. ఈరోజు చూశాను ఆయనను. ఆయన నిరాడంబరుడు. మాట్లాడుతూ వుంటే తలకూడా ఎత్తడంలేదు. అంతే అమాయకుడు. ఈ ప్రదర్శనములో ఏర్పాటు చేసిన బొమ్మలను చూశాను. బొమ్మలకు రంగులు లేవు. అంతా గీతలు. నలుపు తెలుపు కలియకగావుంది. అంతా గీతలే గదా ఈమాత్రము మనము గీయలేమా అనుకోవచ్చు. నేనూ ఊహిస్తూనే వచ్చాను. కాని ఈ గీతలను అందరం గీయగలమా? కేవలము గీతలే కాదుగదా? ఎల్లా గీస్తే భావస్ఫురకముగా అన్ని భంగిమలు వస్తాయో అల్లా గీయాలి. అదేమీ సులభమైనదికాదు. రంగుల బొమ్మలు వేయడము సులభమనుకుంటాను: కేవలం నలుపు తెలుపు కలియకతో అందమైన రూపాలను సృష్టించగల రూపాలను కల్పించడము ప్రత్యేక విశిష్టత. ఆ విశిష్టత 'బాపు'కు వుంది. కథలోని భావాలను స్పష్టంగాను, ముఖ్యాంశమును కళ్లకు కనబడేటట్టు చూపడము ఎంతో కష్టము. ఆంధ్రలోని అతిశయ చిత్రకళ, వ్యాపార చిత్రకళల్లో గొప్ప విశిష్ట పాత్రను ధరించిన బాపుకు నా అభినందనలు, ఆశీస్సులు.

'కళాతపస్వి గా వుండి కొత్త రీతులను కల్పించి నూతన తేజమును పొందుతున్న కళలో ఒక్క మన రాష్ట్రములోనేగాక దేశ, విదేశాలలోకూడా 'బాపు' పేరుపొందాలని నా ఆకాంక్ష. తప్పక పేరుపొందుతారనే విశ్వాసం."

నేడు కళాకారులు, రచయితలు కళకు నూతనజీవము పోస్తున్నారు. దీనిలో సంతోషించవలసిన విషయం ఏమంటే ప్రాచీనకళల ప్రాశస్త్యాన్ని విమర్శించకపోవడము. కని పూర్వభావుడు. మారవంశమునకు సంబంధించి శ్రీ బాపు బొమ్మలు చూశాను. వీటిలో పూర్వకాలంనాటి చిత్రకళలు - ముఖ్యంగా రస్యా, అమెరికాలు గౌరవిస్తున్నాయి. ఇది మన అదృష్టము. ఆదర్శప్రాయమైన జీవితాన్ని పదుపుతున్నందుకు బాపును అభినందిస్తున్నాను. ఆయన చిత్రకళ కొన్ని వేలసంవత్సరాలు చిరస్థాయిగా వుండగలదని విశ్వసిస్తున్నాను.

'ఈనాటి చిత్రకళను అభివృద్ధి చేసేందుకు మనము ఎంతవరకు దీనిని ప్రోత్సహిస్తున్నామో ఆలోచించవలసి వుంది. ప్రభుత్వము కానీయండి, ప్రజలు కానీయండి - ఈ కళాసౌపుణ్యంగలవారికి తగిన ప్రోత్సాహము లేనందువల్ల నేడు చిత్రకళకు ఈనాడు దుర్గతి పట్టింది. వేలకొలది ఏళ్ళనాటి భవనాలను, దేవాలయాలను కళాత్మకసృష్టిని కాపాడేందుకు ప్రభుత్వము కృషిచేస్తోంది. అయితే ఈనాటి కళను కూడా గుర్తించి దీని అభివృద్ధికి ప్రభుత్వము, ప్రజలు సమన్వయంతో కృషిచేయవలసి వుంది.

'రంగులలో చిత్రించే బొమ్మలలో విశిష్టతను చూపడం సులభము. కాని గీతలతో మనిషి ఆకారాన్నే గాక నిజాయితీని, స్వరూపాన్ని, స్వభావాన్ని చూపించే శక్తి అందరికీవుండదు. అది భగవంతుడు ప్రత్యేకించి ఇచ్చిన శక్తి. ఈ శక్తి వల్లనే బాపు ఇంతి ప్రజారంజకమయ్యారు."

సుప్రసిద్ధ రచయిత శ్రీ ఆరుద్ర ప్రసంగిస్తూ "మనకు సచిత్ర పత్రికేయత్వము కొంతకాలము క్రితమువరకు నాంకేవాసేగా వుంది. అనంతకోటి రీతులలో ప్రపంచము వుందని నిరూపించడానికి బాపూ అవతరించాడు. చిన్నప్పుడు బొమ్మలు వేయబోగే బాపును వాళ్ళ నాన్నగారు రాయుడుగారు తిట్టేవారు. పైకి తిట్టినా బొమ్మలను తమబద్దకు వచ్చేవారికి చూపి మురిసిపోయేవారు. పెద్దలు తిట్టినా తప్పు చేయటములేదనే ధీమాతో సాధనచేసి, కళను ఆరాధించినవాడే ఎవరెస్టు పుట్టినస్థానానికి వస్తారు. కళలో వైదగ్ధ్యము పొందటానికి ఇంతి తపస్సు అవసరము. బాపు ఇంత తపస్సు చేశారు.

'ఈ ప్రదర్శనము ఒక సత్యాన్ని బయటపెట్టింది. అన్ని బొమ్మలూ ఒకచోట పెట్టాక ఆయనకు, పాఠకులకు సింహావలోకనానికి నీలు కలుగుతోంది. బాపు బొమ్మలు ఇల్లా వుంటాయని ఈ ప్రదర్శన తెలిపింది.

'తెలుగుదేశపు జీవితాన్ని కళ్లకు కట్టినట్లు చిత్రిస్తూ ఇప్పుడు బాపు అనందిస్తున్నారు. కొంతకాలము తరువాత విజ్ఞానము కూడా ఇస్తారు.'

శ్రీ బి. వి. సత్యమూర్తి కూడా మాట్లాడారు.

శ్రీ జి. రామకృష్ణ స్వాగతము చెప్పారు. సంస్థ అధ్యక్షులు శ్రీ బి. వి. వి. కాండిల్య బాపును పరిచయం చేస్తూ 'బాపు గీసిన ప్రతి గీత ఆయన విశిష్ట శైలిని గుర్తు చేస్తుంది. నీటుగా దర్జాగా, ధీమాగా నిలుస్తుంది. బాపు అతుర్లు వెన్నెలలో ఆడుకొంటే అప్సరసలు. ఆయనను అనుకరించాలని అసంఖ్యాక చిత్రకారులు అహోరాత్రాలు పడుతున్న శ్రమ, కంటున్న కలలు, ఆయన కీర్తి శిఖరాలను అందుకోవాలని చేస్తున్న భగీరథ ప్రయత్నాలు బాపు ఈనాడు ఎంత మహోత్కృష్టమైన స్థానములో వున్నారో వ్యక్తీకరిస్తాయి

పాకిస్తాన్ మంత్రులపై పాదరక్షల ప్రయోగం

ఖుల్నాలో నిరసన ప్రదర్శనలు: పోలీసు లాఠీ ఛార్జీ: విద్యార్థులు సహా పలువురికి గాయాలు

ఢక్కా, జూలై 22: పాకిస్థాన్ కేంద్ర తపాలా మంత్రి శ్రీ ఖాన్ అబ్దుల్ సబూర్, వాణిజ్యమంత్రి శ్రీ వాహిదుజ్జమాన్‌ల గౌరవార్థం నేటి సాయంత్రం ఖుల్నాలో పౌర సన్మానం జరుగుతూ ఉండగా పోలీసులకు ప్రదర్శనకారుల గుంపుకు జరిగిన సంఘర్షణలో పెక్కుమంది గాయపడ్డారు. ప్రదర్శన జరిపినవారిలో విద్యార్థులు కూడా ఉన్నారు.

మంత్రిపదవుల వలంకరించాక తొలిసారిగా జన్మస్థల నియోజకవర్గాలను సందర్శిస్తున్న ఈ ఇద్దరు మంత్రులపట్ల నిరసన తెల్పుతూ పెక్కుమంది పూరేగింపు జరపడానికి ప్రయత్నించగా పోలీసులు 6 గురు విద్యార్థులను అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు.

ఉదయం ప్రదర్శనకారులు పూరేగింపు చేస్తూవుండగా పోలీసులు వారిని అటకాయించారు. ఇరు పక్షాలకు జరిగిన సంఘర్షణలో పెక్కుమంది విద్యార్థులు, ఒక పోలీసు ఉన్నతోద్యోగి గాయపడ్డారు.

తర్వాత ప్రదర్శనకారులు సర్క్యూట్ భవనానికి వెళ్ళి అచట కొంత ఆస్తి నష్టం కావించారు. సాయంత్రం వారు మంత్రులకు పౌరసన్మానం జరుపబడుతున్న మున్సిపల్ పార్కువద్ద గుమిగూడారు. మంత్రులు రావటంతో నల్లజండాలు ఎగురవేశారు. చెప్పులు విసిరారు. పోలీసులు వెంటనే లాఠీ ఛార్జీ జరిపారు.

కొంతమంది లాఠీలు ఈ అల్లర్లను లేవదీయటానికి ప్రయత్నించారని. కాని మంత్రుల ప్రసంగాన్ని నిరటానికి వచ్చిన ప్రజల పత్తిడి వల్ల వారు చెదురిపోగలని వచ్చిందని ఒక అధికార కరపత్రం వెల్లడించింది.

ప్రభుత్వం ఇట్టి దౌర్జన్యాన్ని సహించబోదని శ్రీ సబూర్ హెచ్చరించారు.

అంతకుముందు ఈ మంత్రి జెస్సోర్ విమానాశ్రయానికి రావటంతో జెస్సోర్—ఖుల్నా రోడ్డుపై నల్లజెండాలు పట్టుకుని 1000 మంది విద్యార్థులు నిలబడ్డారని, కాని మంత్రి ఆ త్రోవంట గాక వేరొక త్రోవను ఖుల్నా చేరటంతో వారికి ఆశాభంగం కల్గిందని జెస్సోర్ నుండి మరొక వార్త వచ్చింది.

మద్రాసు జనరల్ ఆస్పత్రిలో ప్రమాదపు కేసుల చికిత్సాశాఖ

సిబ్బందిని పెంచి సర్వసౌకర్యాలుగల ప్రత్యేక విభాగంగా ఏర్పర్చాలని సూచన

మద్రాసు, జూలై 22: ప్రమాదాలకు గురియై నవారికి అత్యవసర చికిత్సను ప్రభుత్వ ఆస్పత్రులు చేయగలగాలంటే ఇప్పుడున్న సౌకర్యాల కంటే ఎక్కువ కావాలి. మనుష్యుల సంఖ్యను చికిత్సా విధానాల సౌలభ్యాన్ని పెంచాలన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆసుపత్రి నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యంగా మద్రాసు నగరంలోని పెద్దాసుపత్రిలో నిత్యమూ ప్రమాదాలకు గురియై గాయాలు దెబ్బలు తగిలి అత్యవసర చికిత్సలకు వచ్చేవారి సంఖ్య దృష్ట్యా అక్కడున్న సిబ్బంది చాలదు అని భావిస్తున్నారు. ఉజ్జాయింపుగా రోజుకు 275 కొత్త కేసులు యీ "సత్వర చికిత్సా విభాగానికి" తీసుకురాబడుతుంటాయని, వీ రందరికీగాను అప్పటివేళలా ఇక్కడేది ఒక మెడికల్ ఆఫీసర్ మాత్రమేనని, రోడ్డు ప్రమాదాల విషయంలో యితను తప్ప మరొకరు కేసును తీసుకోరాదనే నిబంధనావలన కేసులను తీసుకొనే ముందు పోలీసు రిపోర్టు మున్నగు అనేక రాతకోత లుండటంవల్లా చికిత్స ఆలస్యం అవుతుందని తెలుస్తోంది. ఇతనికి పగలు యిద్దరు పర్జన్లు రాత్రి ఒక సర్జన్ సాయంగా ఉంటారు గాని వా రెవరూ పోలీసులకు రిపోర్టుచేసే కేసులను తీసుకోకూడదు. ప్రాథమికమైన రాతకోతలవల్ల ఒకరికంటే ఎక్కువమంది క్షతగాత్రులు పెద్ద ప్రమాదాలకు గురియై తీసుకొనిరాబడ్డప్పుడు మరింత జాగు జరిగి మొదటికే ముప్పు రాగల అవకాశాలు లేకపోలేదు. అంచేత సిబ్బందిని పెంచాలి. అంతేకాదు, యిలా సిబ్బందిని పెంచినా సత్వర చికిత్స లభ్యం కావాలంటే ప్రమాదాలు, ప్రాహిబిషన్ కేసులు పోలీసు వైద్య దర్శనాలు రెండూ అవసరమయ్యే కేసులు తీసుకునే విభాగాన్ని వేరే ఒక అధికారి క్రిందకు నూర్చాలి. ఇలా వేర్వేరు విభాగాలుగా విభజించిన దాలదని ఒక వైద్యాధికారి అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదాలు—అత్యవసర కేసులు తీసుకునే ఆసుపత్రిని పెద్దాసుపత్రినుంచి వేరుగా, పూర్తిగా స్వతంత్రమైన విధంగా యిప్పుడు నగరంలో సెంట్రల్ జైలు ఉన్నచోటుకి మార్చాలి. అప్పుడు సత్వర చికిత్స సాధ్యమవుతుంది. అని ఆయన అన్నారు. వాస్తవానికి యీ విషయం కేంద్రప్రభుత్వం నగర ఆసుపత్రులను పరిశీలించే నిమిత్తం నియమించిన సంఘం ముందుకు యిదివరకే తేబడింది. (జైలును రెడ్‌హిల్స్ ప్రాంతానికి మారుస్తారని అనుకున్నారు).

గ్రంథాలయాల చట్టం సవరణ

మద్రాస్ ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూలై 22: ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రామీణ ప్రజల అవస్థితినీ దృష్టిలో పెట్టుకుని మద్రాసు ప్రభుత్వం గ్రంథాలయ చట్టాన్ని సవరించదల్చుకుంటున్నట్లు శ్రీ భక్తవత్సలం ఇల్లడించేశారు. జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్‌లఅభిప్రాయాలను తీసుకుని యీ సవరణల విషయమై ఆలోచిస్తామని ఆయన చెప్పారు.

విరేచనము క్రమంగా లేనప్పుడు



లాక్సిల్ వాడండి

చాకలేట్ మాదిరి చక్కగా, రుచిగా వుండు విరేచన ఔషధము

బెంగాల్ కెమికల్ కలకత్తా: బొంబై: కాన్పూర్

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. ఆర్. ఎల్. గౌరర్ & కో., 59, బందర్ వీధి, మద్రాసు.

ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. సత్యనారాయణ ఫార్మసీ, కమ్మరి వీధి, విజయవాడ-1 & విజయనగరం,

మీ చిన్న ఆదాలు

పెద్ద మొత్తముగా

పెరుగుటకు వాటిని

బ్యాంక్ ఆఫ్ బరోడాలో

వేయండి

సేవింగ్స్ అక్కౌంట్ మీద

3% వడ్డీ

ఫిక్సెడ్ డిపోజిట్ల మీద కాలవ్యవధి ననుసరించి

5% వరకు వడ్డీ

బ్యాంక్ ఆఫ్ బరోడాలో సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించుటకు ఒక్క రూపాయి మాత్రమే చాలును. ఈ స్వల్ప పెట్టుబడితో కూడా మా సేవింగ్స్ అక్కౌంట్ కమకూర్చే అన్ని వదుపాయములను పొందుటకు మీరు అర్హులై వుందురు. అవే కనుగా—పొదుపు 3%వడ్డీ ...నోటీసు లేకుండా వం॥లో 10% పొర్లు మీ కాతా నుండి ఎంత ఎక్కువ మొత్తమైనా తీసుకొనే అవకాశము...మీరు మక్కువతో అడిగే వస్తువులను కొనగలగుటకు క్రమముగా ఆదాచేసే అవకాశము.

బ్యాంక్ ఆఫ్ బరోడావారి ఫిక్సెడ్ డిపోజిట్లద్వారా మీ ఆదాయం మీద క్రమమైన ఆదాయాన్ని పొందగలరు. ఒక సంవత్సరమునుండి 5 సంవత్సరముల కాలవ్యవధి వరకు మరియు అంతకంటే ఎక్కువ కాలమునకు కూడా ఫిక్సెడ్ డిపోజిట్లు స్వీకరింపబడును. సంవత్సరములో రెండు సార్లు...అనగా జూన్ 30 వ తేదీని, మరియు డిశంబరు 31 వ తేదీని వడ్డీ యివ్వబడును. 5 సంవత్సరములు మరియు అంతకు పైబడిన కాలముగల ఫిక్సెడ్ డిపోజిట్ల పైన 5% అంత ఎక్కువ వడ్డీ మీకు లభించును.

పూర్తి వివరములకు బ్యాంక్ ఆఫ్ బరోడావారి మీ దగ్గరలోనున్న బ్రాంచీని సంప్రదించండి.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(1908 లో స్థాపింపబడినది) హెడ్ ఆఫీస్: బరోడా

బ్రాంచీలు: భారతదేశములో 135 పైగా మరియు తూర్పు పాకిస్తాన్, లండన్, బ్రిటిష్ తూర్పు ఆఫ్రికా మరియు ఫిజి ద్వీపములో బ్రాంచీలు కలవు

DVT-58-2339(R)

ఇప్పుడే వెలువడింది

కోఠారీవారి

ఎకనమిక్ గైడ్ అండ్ ఇన్‌వెస్టర్స్ హాండ్ బుక్ ఆఫ్ ఇండియా-1961

(24 వ ముద్రణము)

చాలావరకు ఇండియాలోని అన్ని కంపెనీలయొక్క పనిచేయు విధానమును వివరముగా తెలియజేయు విస్తృతమైన అఖిలభారత డైరెక్టరీ.

వివరములు

రిజిస్ట్రేషన్ తేదీ
చేసే వ్యాపారం తరహా
మేనేజింగ్ ఏజెంట్ల పేర్లు, వారి అడ్రసులు
మూల ధనముయొక్క వివరములు
దాని సమగ్ర చరిత్ర
టెలిఫోన్ నెంబరు, పోస్టు బాక్సు నెంబరు
టెలిగ్రాఫిక్ అడ్రసు
ఆడిటర్ల పేరు
ఇటీవలి ఆర్థికస్థితి యొక్క స్థూల సమీక్ష
గత 7 యేండ్లలో పొందిన అభివృద్ధి క్రమపట్టీ

పరిశ్రమల తరగతులు

బ్యాంకు, సిమెంటు, బొగ్గు, ఎలెక్ట్రిక్స్, ఇంజనీరింగు, ఇన్సురెన్సు, ఇన్‌వెస్టుమెంటు ట్రస్టు, జనుము, గనులు, కెమికల్, మినలేనియన్ కంపెనీలు, పేపరు, ప్లాంటింగు, పబ్లిక్ సెక్టర్, రైల్వేలు, పంచదార, షిపింగ్, టెక్స్టయిల్స్, వనస్పతులు, ఇతర అనేక విషయములు.

ఆయాశీర్షికలలో వివిధపరిశ్రమలపై సమీక్షలు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వివిధ పన్నుల వివరములు, స్టాక్ ఎక్స్‌ఛేంజి కొటేషనులు, సెంట్రల్, స్టేట్స్, పోర్టు ట్రస్ట్ ఇంప్రూవ్‌మెంటు, ఎలెక్ట్రిసిటి బోర్డు, ల్యాండ్ మార్టిగేజి బాంక్, స్టేటు ఫైనాన్సు కార్పొరేషన్ డిబెంచర్లు, మరియు మునిసిపల్ ఋణములు, మంజూరయ్యే పారిశ్రామిక లైసెన్సులు, విదేశీయ సాంకేతిక సహకారము. ముఖ్యమైన విషయములపై ప్రత్యేక రచనలు.

వర్తక, వాణిజ్య, పారిశ్రామిక యజమానులకు ఉపయుక్తమైన వివరములు క్షణంలో అందిచ్చే పుస్తకం.

సులభంగా వివరములు తెలిసికొనేందుకు వీలుగా తంబ్ ఇండెక్సుతో

తయారైన రెండు సంపుటములు

పరిమాణం: క్రౌన్ ఆక్టావో - సన్నని బైబిల్ కాగితంలో అచ్చయినది

పుటల సంఖ్య: 3786

ధర: ఇండియాలో రు. 50/- (పేకింగ్, ఫార్వార్డింగ్‌నకు రు. 10/- అదనం)

విదేశాలకు £ 6/- లేక 17 డాలర్లు (పర్చేస్ మెయిల్ ద్వారాపోస్టేజి ఉచితం)

కాపీలు లభించు స్థలము:

కోఠారి & సన్సు

పి. బి. నెం. 267, ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి, మద్రాసు - 1.

పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ ఆషాఢ బ॥ అష్టమి 1962 సం॥ జూలై 24 మంగళవారం మం॥ అష్టమి రా. 8 4; అశ్విని పా 7-50; వర్జ్యం పా 4 3 ల 5-34; కు; వర్జ్యం పె. 5-4 ల

బ॥ నవమి జూలై 25 బుధవారం

బ॥ నవమి సా. 7-7; భరణి సా. 6. 54; శేష వర్జ్యం 6-36 కు.

ఆంధ్రపత్రిక

ఒడులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
కొడులకు నని పేయకునికి
పరాయణము పరమధర్మపరములు నెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ ఆషాఢ బ॥ అష్టమి

మంగళవారం

అఘాయిత్యం

ఏపని చెయ్యకూడదో అపని చైనా చేసింది. ఇది మొదటిసారి కాదు; సరిహద్దులలో తగాదా ప్రారంభమైన తర్వాత మూడో సారి. 1959 లో రెండుసార్లు, ఒకసారి లాంగ్జూవద్ద ఇంకో సారి లడక్‌లోను, చైనా ఇట్లాగే కాల్పులుసాగించింది. ఆతర్వాత శాంతసంయమనాన్ని చూపించినా ఇప్పుడు కోల్పోయింది. తిరిగి భారతదేశం సరిహద్దుల్లో కాల్పులు సాగించింది; అంటే సరిహద్దు వివాదంలో తన వాదం బలహీనమైంది గనుక, ఆయుధాలద్వారా ఆ తగాదాను పరిష్కరించుకోగలనని, లేదా, ఆయుధాల ద్వారా భారతదేశాన్ని భయపెట్టి పరిస్థితినితనఇష్టంవచ్చినట్లు మార్చుకోవచ్చుననిభావిస్తున్నది.

కాని ఈ చర్యల్లు తాలూకు చర్యల్లు; భారతదేశం వీటికి భయపడదు. అట్లా భయపడదని చైనాకుకూడా తెలుసు. అయినా, ఇంకోప్రయత్నం చేసిచూద్దామని ఈ కాల్పులు సాగించినట్లు భావించవలసి వస్తున్నది. అయితే, ఆత్మరక్షణార్థం భారతదేశం సైనికులు కూడా ఇప్పుడు కాల్పులుజరిగిన ప్రాంతాలలో ఒకచోట ఎదురుకాల్పులు సాగించినందువల్ల, చైనాకు పరిస్థితి స్పష్టంగా అర్థం అయివుంటుంది.

భారతదేశంకంటే చైనా సైనికంగా బలంగల దేశం కావచ్చు. అంతమాత్రంచేత దౌర్జన్యపద్ధతులకు దిగడం సభ్యతాకాదు; రాజకీయమూ కాదు. ఎందుచేతనంటే ఏ దేశము తన ఆత్మగౌరవాన్ని ధర్మవిహితము, చరిత్రచేత రూఢము అయిన తన సరిహద్దులను అనాగరికపద్ధతులకు భయపడి బలిపెట్టకోదు. ఇటువంటి పరిస్థితులలో ఒక దేశం బలం ఎంత అన్నది ప్రశ్నకాదు. ధర్మం ఎటువైపు వున్నది అన్నదే ప్రశ్న ఈ వివాదంలో ధర్మం భారతదేశం వైపునే వుంది. అందువల్లనే ప్రపంచం-రష్యాతోసహా-భారతదేశాన్ని బలపరుస్తున్నాయి. అందువల్ల కూడా చైనా రెచ్చిపోతున్నట్లు భావించవలసి వస్తున్నది.

భారతదేశం తనపై దురాక్రమణ చేస్తున్నట్లు, యథాస్థితిని భగ్నం చేస్తున్నట్లు, శాంతియుతమైన పరిష్కారాన్ని వాంఛించనట్లు చైనా ఆరోపిస్తున్నది. అందువల్ల చైనాకు సంతృప్తి కల్గచ్చువేమోగాని, ప్రపంచంలో ఎవ్వరూ ఈ ఆరోపణలను నమ్మడంలేదు. కారణం (1) భారతదేశ సరిహద్దులో తగాదాను తెచ్చిపెట్టింది చైనా; (2) వేలయేండ్లుగావున్న చైనా-భారతదేశాల స్నేహానుబంధాలను త్రుంచివేసింది చైనా; (3) భారతదేశం భూభాగాన్ని ఆక్రమించుకొని అక్కడ సైనికస్థావరాలు, రోడ్లు నిర్మించుకుంటూ అధునాతనమైన అయుధాలను చేరుస్తున్నది చైనా. చైనా ఇట్లా చేస్తున్నట్లు తెలిసిన ఎంతోకాలానికిగాని భారతదేశం తన సరిహద్దుల రక్షణకుగాను తగు చర్యలు కూడా తీసుకోలేదు. అంటే చైనాపట్ల తనకున్న నమ్మకాన్ని, స్నేహభావాన్ని పురస్కరించుకునే భారతదేశం ఇట్లా చేసింది. అందుకే చైనా దురాక్రమణ సంగతి తెలియగానే భారత ప్రధాని నెహ్రూ "చైనా మిత్రద్రోహము, నమ్మకద్రోహము" చేసిందన్నారు.

అందువల్ల చైనా ఇప్పుడు గాల్వాన్‌లోయ తనది అని, లేక మరోప్రాంతం తనది అని అక్కడినుంచి భారత సైన్యాలు ఉపసంహరింప బడాలని, లేకపోతే, ఏమోచేస్తానని బెదిరిస్తే ఇక్కడ భయపడేవారు ఎవ్వరూలేరు. అక్కడనుంచి మరి ఇతరమైన భారతప్రాంతాలలోంచి ముందు చైనా తన సైన్యాలను ఉపసంహరించాలి. 1954 లో టిబెట్ ఒప్పందం కుదిరినప్పుడు చైనాసైన్యాలు ఎక్కడ వున్నాయో అక్కడికి ఇప్పుడు నిజంగా చైనా తన సైన్యాలను ఉపసంహరించవలసివుంది. కాని భారతప్రధాని చైనాను ఆపని కూడా చేయనక్కరలేదని, 1956 లో చైనా దేశపటాలలో చూపివున్న సరిహద్దులమేరకు ఉపసంహరిస్తే చాలుననీ సూచించి వున్నారు. ఇంతవరకు చైనా ఆ సూచనను గురించి తగిన సమాధానం ఇవ్వలేదు సరిగదా "స్నేహం" పేరుతో తుపాకులను, మోర్టారులను ప్రయోగిస్తున్నది.

అందువల్ల భారతదేశం చైనాలమధ్య స్నేహాన్ని గురించి ఆ స్నేహంకోసం ఎంతో ఓపిక, ఓర్పు చూపెడుతున్నామని చైనా అధిపతులు చెప్పేకబుర్లు, వ్రాసే ఉత్తరాలు కేవలం అర్థంలేని వేగాకవంచనాబుద్ధితో కూడినవి కూడా అవుతున్నాయి. చైనా దాష్టీకానికి లొంగిపోవడమే ఈ రెండు దేశాలమధ్య స్నేహానుబంధాన్ని ధృఢపరిచే మార్గం అయితే, ఆ మార్గాన్ని భారతదేశం పూర్తిగా తిరస్కరిస్తుంది; తిరస్కరించింది. అట్టి స్నేహం ఎప్పుడూ మంచిది కాదు.

కాబట్టే భారతదేశం స్పష్టమైన విధానాన్ని ఏర్పాటు చేసుకున్నది. తానై సరిహద్దుల్లో పరిస్థితులను ఉద్రేకపరచదు. చైనా ఉద్రేకపరిచినా, ముందుకు వచ్చినా సహించదు. ప్రతిఘటిస్తుంది. ఇప్పుడు ఈ ప్రతిఘటన సంగతి చూద్దామనే. చైనా ఈ కాల్పులకు దిగివుంటే అందువల్ల ఏర్పడే సర్వ విపరిణామాలకు చైనాయే బాధ్యతవహించవలసివుంటుంది.

పోతే, ఇక చైనా బెదిరింపులను గురించి కూడా భారతదేశం జాగ్రత్తవహించవలసి వుంది. ఒకప్పుడు బలవంతులైనవారికి కూడా మనోదార్ఢ్యం వుండదు. ముఖ్యంగా చైనా అట్టిదేశంగా కన్పిస్తున్నది. నిజంగా బలహీనులకంటే ఇట్టివారు ఎటువంటి నీచమైన పనికైనా ఒడిగట్టగల ప్రమాదం వుంది. కాబట్టి భారతదేశం చైనావిషయంలో సర్వదా అప్రమత్తంగా వుండడమేగాక, సరిహద్దులలో చైనాప్రమాదాన్ని, దురాక్రమణను శాశ్వతంగా తొలగించగల విధానం ఏదోకూడా ఇప్పుడు ఆలోచించుకోవలసి వుంది.

ఉజ్వలభవిష్యత్తుగల ప్రజాస్వామిక పక్షం

[శ్రీ లెన్ విలియమ్స్]

అధ్యక్షులు పోటీ చేశారు. ఇచట లిబరల్‌పక్షం ద్వితీయస్థానం లభించింది. అయితే కార్మిక అభ్యర్థికి లభించిన మెజారిటీ 7000 కు పైగా వున్నందున ఈ ద్వితీయస్థానం లెక్కించుకోతగ్గదికాదు.

అయితే ఆరోజే ఆర్పింగ్టన్‌లో జరిగిన ఉపఎన్నికలలో లిబరల్ పక్షానికి బ్రహ్మాండమైన విజయం లభించింది. టోరీప్రాబల్యంకల ఈ స్థానాన్ని లిబరల్ అభ్యర్థి 8000 కన్నా తక్కువ కాని వోట్లతేడాతో గెలిచాడు. సర్వ ఎన్నికలలో ద్వితీయస్థానం పొందిన కార్మికపక్షానికి మొత్తంపడ్డ వోట్లలో ఎనిమిదోవంతు వోట్లుకూడా పడలేదు. అందువల్ల కార్మిక అభ్యర్థికి ధరావతు కూడా దక్కలేదు.

దీనితో పైకిలేస్తున్న అలగా కన్పించిన లిబరల్ పక్షం వరదగాఊరినట్లు గోచరించింది. అందుకనే అదేరోజు పాంటీ ఫ్రాక్ట్ గని నియోజకవర్గంలో కార్మిక అభ్యర్థి తిరిగి గెలుపొందినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. ఈ ఉపఎన్నికలలో లిబరల్ అభ్యర్థి పోటీ చేయకపోవటం బహుశా దీనికి కారణం కావచ్చు.

ఉపఎన్నికల వరుసలోని చివరి రెండు ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగాయి. ఆ సందర్భాలలో సర్వ ఎన్నికల్లో కార్మికపక్ష అభ్యర్థి గెలిచారు. కార్మిక అభ్యర్థికి పడ్డవోట్లు సుమారు 5 శాతం పెరిగినప్పటికీ అతనికి తృతీయస్థానం మాత్రమే లభించింది. ఇది లిబరల్ పక్షం పలుకుబడికి మరొక నిదర్శనంగా నిలిచింది.

మరుచటిరోజు మిడిల్‌బరోలో ఈస్ట్‌లో మూడవ ఉపఎన్నిక జరిగింది. సర్వఎన్నికలలో ఇచట టోరీతో జరిపిన ముఖాముఖిపోటీలో కార్మికఅభ్యర్థి అధికమైన సంఖ్యాబలంతో గెలుపొందారు. ఉపఎన్నికలలో 4 గురు అభ్యర్థులు వున్నారు. టోరీ అభ్యర్థికన్నా అత్యధిక సంఖ్యాబలంతో కార్మికఅభ్యర్థి గెలుపొందినప్పటికీ ఈ ఫలితాన్ని వార్తాపత్రికలు మొత్తంపడ్డ వోట్లలో 18 శాతంపైగా గడించుకున్న లిబరల్ పక్షానికి లభించిన ప్రముఖ విజయంగా వ్యాఖ్యానించాయి. ఆతర్వాత వారం లోపల బ్లాక్‌పూల్ సౌత్‌లో మరొక ఉపఎన్నిక జరిగింది. అచట టోరీ అభ్యర్థిని పడగొట్టి లిబరల్

కుల ప్రాతిపదికపై ప్రమోషన్ ఉద్యోగుల అభ్యర్థికి హేతువు

ముఖ్యమంత్రి జవాబు: ఐతే ఇప్పటి నిబంధనలు సవరించే వీలేదని జవాబు

శ్రీ తన్నేటి, సంజీవరెడ్డిగార్ల వాగ్వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 23:

కులాల ప్రాతిపదికగా ఉద్యోగాలలో ప్రమోషన్లకు రిజర్వేషన్ పుండరమువల్ల ఎంత మంచిపనిచేసినా, ప్రమోషన్ రాదన్న అసంతృప్తి ప్రజలలో ఉద్యోగులలో వున్నదని ఏడిత్వానికి తెలుసునని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు. ఈ అసంతృప్తికి సంబంధించి అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులకు సుమారు సంవత్సరం క్రితము ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఒక లేఖ వ్రాశారనీ, దీనిపై వివరణ కోరుతూ ఏడానికి, చేయాల్సిన మంత్రికి వ్రాశామనీ కూడా శ్రీ సంజీవరెడ్డి తెలిపారు. ఈ అసంతృప్తి మన ఒక్క రాష్ట్రములోనే కాక దేశవ్యాప్తముగా వుందన్నారు

నేడు ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ కృష్ణా (కమ్యూ) లడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానము యిస్తూ పైవిధంగా చెప్పారు

అంతకుముందు శ్రీ తెన్నేటి విశ్వనాథము అడిగిన ప్రధాన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానము యిస్తూ ఇటీవలి నుండి వెలువడిన ఒక పత్రికలో మే 21 వ తేదీన ఉద్యోగాభివృద్ధికి అడ్డంకులు' అన్న శీర్షికలో వెలువడిన ఒక లేఖ ప్రభుత్వ దృష్టికి తేలదు లేదని జవాబు చెప్పారు.

ప్రస్తుత నిబంధనలు ఉద్యోగుల ఛాన్స్ అవకాశముల లభ్యతకైతే రగిలినిగానే ఉన్నంతవరకు వీటిని సడలించే ఉద్దేశ్యము లేదని కూడా ఆయన అన్నారు.

దీనిపై ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథము మధ్య వాగ్వివాదము జరిగింది.

శ్రీ విశ్వనాథము: ప్రభుత్వ దృష్టికి తేలదే వదా అంటే లేదు అని సమాధానము చెప్పారు ప్రశ్న అడగడములో ఉద్దేశ్యము విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవడమే. ప్రశ్న అడిగాను గనుక అది చూసి చెప్పాలి. ఇకముందైనా ఇల్లాంటి ప్రశ్నలకు 'లేదు' అని సమాధానము చెప్పరాదని మనవి.

ముఖ్యమంత్రి: జవాబు ఎల్లా చెప్పాలో నేనుంగుదు. నాకు పాఠము నేర్పుకో నక్కర లేదు.

శ్రీ విశ్వనాథము: పాఠము తగ్గించుకోవలసి వుంది.

సభాపతి: రెచ్చగొట్టే విధముగా మాట్లాడవద్దని గౌరవముగ్గా కోరుతున్నాను.

శ్రీ విశ్వనాథము: రెచ్చగొట్టే విధంగా పనేమీ చేయుదంటేనండి? ప్రశ్నలను చూసి సరియైన సమాధానము చెప్పాలని కోరుతున్నాము. ప్రశ్నలు చేయుదంటే మానేస్తాము. సమాధానాలు అల్లాగే చెప్పేస్తుమండి. సమాధానాలు అల్లాగే చెప్పేస్తుమండి. ఇల్లాయితే అవసరమండి.

ముఖ్యమంత్రి: ప్రశ్న వేసేకాలే లేక చూసి జవాబు చెప్పాను.

విశ్వనాథము: పాఠము నేర్పుకో నక్కర లేదని ముఖ్యమంత్రి అన్నారు. పాఠాలు నేర్చుకునేయిరు మేము వచ్చాం. దానిలో ఒకటి ఇదాక నేర్చుకున్నాను. ప్రశ్నలు అడగడము శాసనసభ్యునికి ఉన్న హక్కు. మంత్రులు కోపము రెచ్చగొట్టకూడదని మనవిచేస్తున్నాను.

శ్రీ శ్రీ కృష్ణ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగులు పంపే దరఖాస్తులపై చాలా అలస్యము జరుగుతోంది.

ముఖ్యమంత్రి: రాష్ట్రం లేదా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అడ్వాన్సు దరఖాస్తులు పంపడానికి వీలు ఉంది. డిపార్టుమెంటువారు తరువాత పంపుతారు.

శ్రీ శ్రీకృష్ణ: డిపార్టుమెంటు నుంచి సరియైన టైమ్‌లో దరఖాస్తులు రావడము లేదనియు పి. ఎస్. సి. తెలియజేస్తోంది.

శ్రీ విశ్వనాథము: ముఖ్యమైన విషయము వెలువెలు. నెల పాపము నేర్పుకో నక్కర లేదు.

శ్రీ విశ్వనాథము: కోపము తగ్గించుకోవలసి వుంది.

సభాపతి: రెచ్చగొట్టే విధముగా మాట్లాడవద్దని గౌరవముగ్గా కోరుతున్నాను.

శ్రీ విశ్వనాథము: రెచ్చగొట్టే విధంగా పనేమీ చేయుదంటేనండి? ప్రశ్నలను చూసి సరియైన సమాధానము చెప్పాలని కోరుతున్నాము. ప్రశ్నలు చేయుదంటే మానేస్తాము. సమాధానాలు అల్లాగే చెప్పేస్తుమండి. సమాధానాలు అల్లాగే చెప్పేస్తుమండి. ఇల్లాయితే అవసరమండి.

ముఖ్యమంత్రి: అది అనవసరము. ఉద్యోగములో చేరిన అరు నెలల్లో అయినా—సాంకేతిక ఉద్యోగములు తప్ప, ఉద్యోగులను పంపిస్తాము. దీనికి ప్రభుత్వ అభ్యంతరము ఏమీ లేదు.

ప్రశ్నోత్తరాల అనంతర శ్రీ తెన్నేటి మొదట జరిగిన వాగ్వివాదాన్ని ప్రస్తావించి యిలా అన్నారు: "నేటి ప్రారంభములో కొంత వాగ్వివాదము జరిగింది. రెచ్చగొట్టే రీతిని మాట్లాడవద్దని మీరు చెప్పారు. నా ప్రశ్నకు చెప్పిన జవాబుకు నాకేమీ బాధలేదు. కాని ....

సభాపతి: అవును. రెచ్చగొట్టే విధముగా మాట్లాడటము మంచిదికాదు.

శ్రీ విశ్వనాథము: రెచ్చగొట్టినట్లు నేను అన్నదేమీ లేదు. నేను ఏమన్నానో ఒకసారి టేపు రికార్డు పెట్టి వినిపిస్తారా?

ముఖ్యమంత్రి: పత్రికలోని విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడిగారు లేదన్నాను. ప్రశ్న వేసిన తరువాత ఈ విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ప్రశ్న వేసే వరకు మా దృష్టికి రాలేదు. ఇక ఇల్లాంటి ప్రశ్నలకు లేదు అని సమాధానము చెప్పవద్దంటే అర్థము ఇంతవరకు మేము ఏదో తప్పు చేసినట్లు ఇకపిమట అల్లా చేయవద్దన్నట్లు. నేనుకూడా మానవుడినే.

శ్రీ విశ్వనాథం: కోపముగా ఉంటే సభ్యులు సభ్యులు స్నేహపూర్వక వ్యవహరించలేరు.

గ్రామాలలో విధిగా వైద్యపట్టభద్రుల సేవ

రాష్ట్రప్రభుత్వంకూడా పరిశీలిస్తోందని శాసనసభలో ఆరోగ్యమంత్రి వెలడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 23:

వైద్య పట్టభద్రులకు డిగ్రీ ప్రసాదించేముందు కొన్ని సంవత్సరాలపాటు గ్రామాల్లో సేవను అనివార్యము చేసే విషయాన్ని అఖిల భారత ఆరోగ్యమండలి పరిశీలిస్తున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీ పై. శివరాము ప్రసాద్ నేడు శాసనసభలో చెప్పారు.

వైద్య ము. ప్రజారోగ్యశాఖలపై జరిగిన చర్చకు సమాధానము ఇస్తూ ఈ సమస్యను రాష్ట్రప్రభుత్వముకూడా పరిశీలించగలదని అన్నారు.

ఇందులో న్యాయసంబంధ మైన చిక్కు ఏదైనా వున్నాయేమో పరిశీలించవలసివుందని మంత్రి చెప్పారు.

(శ్రీ పైలంలో మూలికౌషధమును పారంభించాలని శ్రీ విశ్వనాథము గారు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలించగలదని శ్రీ కిషన్ ప్రసాద్ హామీ ఇచ్చారు.

మంత్రిగారు సమాధానము ఇచ్చిన తరువాత సభ్యులు వైద్యము పద్దుక్రింద రు 5,78,62,000. ప్రజారోగ్యపద్దుక్రింద రు 2,67,83,000 లు మంజూరు చేశారు.

ప్రారంభములో ఆరోగ్య మంత్రి (గ్రామాల్లో వైద్య, ప్రజారోగ్య ఆధ్వర్యపట్ల ప్రభుత్వము అభిప్రాయపడినదనే అనే విషయము ఉండేదని చెప్పారు.

"పరిమితి సాధనసంపత్తికి లోబడి కార్యక్రమాలు అమలు జరుగుతూవలసి వుంది. ప్రస్తుతము అర్హతలున్న డాక్టర్లు గ్రామాల్లో సేవను అనివార్యము చేసే విధానము ప్రతిపాదించాలంటే ప్రస్తుత పరిస్థితి మెరుగు కావలసివుంది. ఆరోగ్యపట్టభద్రులను - ముఖ్యంగా అడిషనల్ డాక్టర్లను ఎక్కువ చేయుటకు ప్రభుత్వము ఆలోచన చేయుటకు తీసుకుంటున్నది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలుపుతున్నాను.

జిల్లా ఆస్పత్రులనుండి ప్రతివారం తుయ, కన్ను, చెవి ప్రదేశాలనుంచి కాలూ కాలు ఆస్పత్రులకు పంపే విషయం ప్రభుత్వము ఆలోచిస్తున్నది. తుయ రోగులకు ఇచ్చే లేపనాలను ఎక్కువ చేసే విషయం కూడా ఆలోచనలో వుంది.

దిగువతి నిర్బంధాలవలన ఎక్స్-రే పరికరాలు ఇబ్బందిగా వుంది. ప్రస్తుతం ఇక్కడివున్న కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలావయార్ తో చర్చిస్తాను.

మిశ్రమవైద్య విధానము నిరుపయోగమని అనుభవములవల్ల తేలింది. అందువలన శుద్ధ ఆయుర్వేదాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వము అనుకుంటోంది. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలను ఈ స్థానియా విశ్వవిద్యాలయంతో అనుబంధించే విషయమై సర్వులు తీసుకుంటున్నాము. విద్యార్థుల శ్రేయస్సు గమనించి అనుబంధము ఏర్పడగలదని ఆశిస్తున్నాను" అని ఆరోగ్యమంత్రి చెప్పారు.

ఆహారపదార్థముల కల్తీ విషయమై వచ్చిన విమర్శలకు సమాధానము ఇస్తూ ఈ కల్తీ ఉత్పత్తి అయ్యేచోటనే జరుగుతోందనీ, స్త్రీలుకూడా కల్తీ పూనుకుంటున్నట్లు ఫిర్యాదులున్నాయని మంత్రి అన్నారు.

ఇటీవల హైదరాబాద్ లో కేంద్రము ఏర్పాటు చేసిన ప్రాంతీయ మెడికల్ స్టోర్సు అభివృద్ధి చేయబడుతుందనీ, ఆంధ్రప్రదేశ్‌కు కావలసిన మందులన్నీ ఈ స్టోర్సు ద్వారా పరిపూర్ణంగా కావలసిన శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

హోమియోపతితోపాటు అన్ని వైద్య విధానాలను ప్రభుత్వము ప్రోత్సహించగలదని మంత్రి హామీఇచ్చారు. అప్పటికి ప్రవేశము దొరకని రోగి అంటూ వుండకూడదనేది తమ లక్ష్యమన్నారు.

డి. ఎం. కె. పై నిషేధం

సింహళప్రభుత్వ చర్య

కొలంబో, జూలై 23: శ్రీలంకలోని ద్రవిడ మున్నేట్ర కజగానికి చెందిన ఈ తూడు పార్టీ బ్రిటిష్ కాలంలోనే ప్రధాన కార్యాలయాల నేర్పరచుకొని మూడు పేర్లతో నూరుకి పాయకత్వాన పనిచేస్తున్నాయి.

1. శ్రీ ఇలాం కెలియాని నాయకత్వాన గల సిలోన్ ద్రవిడ మున్నేట్ర కజగం.

2. శ్రీ ఇగా అతిముణి నాయకత్వాన గల ద్రవిడ మున్నేట్ర కజగం.

3. శ్రీ అంథ నీముత్తు నాయకత్వాన గల అల్ సిలోన్ ద్రవిడ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్.

అనాదిగా పరిస్థితి నిబంధనల క్రింద జారీచేయబడిన ఈ నిషేధపు ఉత్తర్వులను సరిగ్రాత్రి కాబినెట్ లో ప్రకటించారు.

ద్రవిడ మున్నేట్ర కజగపు కార్యక్రమాలు శ్రీలంక వాసులలో అసంతృప్తిని రెచ్చగొట్టడాని కుద్దేశింపబడ్డాయని ప్రధానమంత్రికి విశ్వాసం కలిగినందున నిషేధపు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

ప్రభుత్వ పక్షమైన శ్రీలంక ప్రీడం పార్టీ, ద్రవిడ మున్నేట్ర కజగాన్ని నిషేధించమని గతవారం అర్థించింది. గవర్నర్ ప్రసంగంపై గతవారం ప్రతినిధుల సభలో జరిగిన చర్చలో కూడా సభ్యులు పై అభ్యర్థన చేశారు.

ఇదిలా ఉండగా ఆల్ సిలోన్ ద్రవిడ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్ నాయకుడు నేటి ఉదయం పత్రికలవారితో ప్రసంగిస్తూ ఫెడరేషన్‌ను తామే వచ్చికంగా రద్దుచేశామనీ, ఆ విషయాన్ని ప్రధానికి తెలియజేశామనీ అన్నారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేక వుద్యమం

నిన్నరాత్రి మరో ఇద్దరి అరెస్టు

మద్రాస్, జూలై 23: డి. యం. కె. వారి ధరల పెరుగుదల వ్యతిరేక వుద్యమం సందర్భమున గురువారం పంఘటనల పర్యవసానముగా గతరాత్రి మరో ఇద్దరిని అరెస్టు చేశారు. దీనితో ఇంతవరకు నిరోధక నిర్బంధము క్రింద 387 మందిని అరెస్టు చేశారు.

గురువారం పంఘటనల సందర్భమున మొత్తము 2228 మి అరెస్టు చేశారు.

ఇవాళ ఉదయం 60 మందిని అరెస్టు చేసి మాజిస్ట్రేట్ముందు హాజరు పర్చగా వారికి రు 7 ల చొప్పున జుల్మానా, ప్రత్యామ్నాయముగా వారమురోజులు జైలుశిక్ష విధించబడింది,

నైరోబీ వద్ద ఘోర దౌర్జన్యం

భారతీయుని కుటుంబంపై

నైరోబీ, జూలై 22: ఇక్కడకు 200 మైళ్ళ దూరంలో వున్న ఎలాగెట్ లో గతి అర్ధరాత్రి మోహన్ లాల్ కిథాల్ అనే ఒక భారతీయ వగలపు దుకాణ ఇంటిలోకి దుండగు ఆఫ్రికన్ జొరబడి కత్తులతో దౌర్జన్యాలు సాగించారు.

శ్రీ ఒథాల్ కి 13 ఏండ్ల కుమార్తె కత్తి పోటులకు గురై మరణించింది. ఆమె 12 ఏళ్ళ సోదరి, ఏడుమిదేళ్ళ తమ్ముడు ఆస్పత్రిలో చేర్చబడి ప్రమాదస్థితిలో వున్నారు. తలిదండ్రులకు కొద్ది గాయాలు తగిలినవి.

ధనాపహరణ ఈ దుండగానికి కారణమై వుంటుందని అనుకొంటున్నారు. కొంగలను తాలూని దుకాణములో ఇద్దరు అరెసు చెయ్యబడినారు.

విద్యాలయం, సాంస్కృతిక విద్యాలయం లో ఉపన్యసించటానికి శ్రీ రాధాకృష్ణన్ ను ఆహ్వానించియున్నది. వచ్చే నెలలో ఈ ఫిల్మ్ షూటింగ్ ను శ్రీ రాధాకృష్ణన్ తిలకిస్తారు.

ఈ చిత్రానికి శ్రీ ఫోక్ మ నిర్మాత, స్క్రీన్‌ప్లేభాగంలో ఈ చిత్రానికి శ్రీ మిశిటిరాడో దర్శకత్వం వహిస్తారు.

వివిధ కులాల అంతర్వివాహాలు

ఎంబోయా సూచనపై భారతసంతతి విముఖ

కెనాయ్, జూలై 23: కెన్యాలోని వివిధ జాతులవారు అంతర్వివాహాలను అంగీకరించాలని ఆఫ్రికన్ నాయకుడు టామ్ ఎంబోయా విన్న కెన్యా భారతీయ కాంగ్రెస్ వార్షిక సభలో సూచించారు.

శ్రీ ఎంబోయా వివాహ సమస్యను రాజకీయాలలో ముడిపెట్ట బంగాలుండలేదనీ, ఎవరికి కిష్టమైనవారిని వారు వివాహం చేసుకోవచ్చనీ అన్నారు. కాంగ్రెస్ నాయకులు శ్రీ గోవిందు మదుర్యిలాలు శ్రీ గోవిందు మదుర్యిలాలు ప్రసంగించారు.

విద్యా సంస్థలకు వెళ్ళాలన్న విద్యార్థులకు ప్రత్యేక జీవనవిధానాలు వున్నవనీ, ఆఫ్రికా వారి జీవనవిధానం మీరితే వాటికి విభిన్నమైనట్టిదనీ, అది అల్లాగే కొనసాగుతుందనీ శ్రీ కె. ఎస్. మాండలియా అన్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు, జూలై 23: ప్లానింగ్ కమిషన్ పరిపాలనాశాఖలో ఆఫీసింగు కార్యదర్శి శ్రీ జి. కామయ్యను ఈ నెల 14 నుంచి రిటైరు అయిన శ్రీ యస్. పంతులు స్థానానికి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖకు కార్యదర్శిగా నియమించారు.

కర్నూలు జాయింటు కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్‌ను శ్రీ బి. కె. వెంటయ్య స్థానానికి భూమి సంస్కరణల ప్రస్థోన్నతి కమిషనరు విద్యుత్ బోర్డు ఎక్స్-అఫీషియో జాయింటు కార్యదర్శిగా నియమించారు శ్రీ వెంటయ్య శ్రీ సుశీల కుమారి బదులు రిటైరు అయిన బోరు జాయింటు కార్యదర్శిగా పనిచేస్తారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, జూలై 22: ఉదయం గవర్నరు, శ్రీమతి లలిత పవార్ శ్రీ ప్రసన్న కజారియా శాలిలోన్నతి పాఠశాలలో రామ్మోహనరావు ఏనాటి దాకా దరమ్మ స్మారకభవన ప్రారంభోత్సవము నకు హాజరయ్యారు

సైనిక ప్రధాన సేవల డైరెక్టరు జనరల్ లె. జనరల్ భటియా రాజభవనలో దిగారు.

శ్రీ నాగిరెడ్డి హక్కుల తీర్మానం త్రోసివేత

ఆలపాటికి, ఆయనకు ప్రైవేటు సంభాషణ సభకు సంబంధంలేదని సభాపతి తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 23:

స్థానిక పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యపై ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ నాగిరెడ్డి పెట్టిన హక్కుల తీర్మానము సభాపతి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో త్రోసివేశారు. ఈ తీర్మానముపై సభలో చర్చించుటకుగాని, హక్కుల సంఘానికి పంపుటకుగాని అవసరమైన ఆధారములు ఏమీలేవని ఆయన అన్నారు.

సభాపతి ఇలా తెలిపారు: శ్రీ నాగిరెడ్డి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగార్ల మధ్య ఏమి సంభాషణలు జరిగాయో అవి సభ్యులకు తెలియదు. ఎందుచేతనంటే ఆ సంభాషణలకు సభలో చర్చలోవున్న విషయాలకు సంబంధము లేదు. అందువల్ల సభ్యులకు గాని లేక బాధ్యతలను నిర్వహించటానికి గాని అవి బాధకము కావటములేదు. అంతేగాక సభ్యుల హక్కులను అవి భంగపరుస్తున్నట్లు అర్థము చెప్పటానికి కూడా వీలులేదు. ఆ కారణంచేత శ్రీ వెంకట్రామయ్య తరఫున చెప్పి గాని విషయాన్ని గౌరవిస్తే సభకు ప్రకటనకు సంపదని తివకు వాగ్దానము చేసివున్నట్లు, అట్లాచెప్పక ప్రకటనను జరిపించి వాగ్దానభంగము చేసినట్లు శ్రీ నాగిరెడ్డి చేసున్న వాదమును నేను ఎంతగానో గ్రహించి విశ్రమించలేకుండా వున్నాను. శ్రీ వెంకట్రామయ్యకు అట్లా చెప్పవలసిన బాధ్యత లేదు. ఆయన ఇచ్చిన మాటను పుత్రిత్వ చేయవచ్చు. ఇక్కడ ఇదంతా విషయంకూడా వుంది. శ్రీ వెంకట్రామయ్య 18 వ తారీఖు మధ్యాహ్నం 3 గంటలకు ఆ సమాచారాన్ని శ్రీ నాగిరెడ్డికి ఎట్లాగూ తెలియజేశారు. ఈ విషయాన్ని ఆయన కూడా ఆమోదిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఒకరి నిజాయితీని ఒకరు శంకించడము నిజంగా దురదృష్టకరముగా వుందని చెప్పక తప్పదు

లేదు.

ఈ సందర్భములో సభాపతి రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు కార్యక్రమ వ్యవహారాలలో నేడలను కూడా వివరించారు. శ్రీ నాగిరెడ్డి 19 వ తారీఖున 173 వ నిబంధన క్రింద ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నట్లు నోటీసు ఇచ్చారు. నేను ఆ తీర్మానాన్ని 21 వ తారీఖున సభ ముందుకు తీసుకొనిరా వలసిందని ఇట్లా శ్రీ వెంకట్రామయ్యకు కూడా చెప్పి నోటీసు ప్రతిని ఆయనకు అందజేయవలసిందని 174 వ నిబంధన ప్రకారము కోరాను. ఇప్పుడు ఈ విషయం ఆలస్యమయినదు చర్చకు రావలసినంత గట్టిదో కాదో తేల్చవలసి వుంది. విషయం గమనార్హమైనదిగా వుంది. అల్పమైనదిఅయివుండి ఏ విధంగా చూచినా సభవారి హక్కులకు భంగము కలిగించేది గాకుండా వున్నట్లయితే అప్పుడు ఆ విషయాన్ని సభలో చర్చకు పుచ్చవలసిందిగా ఆమోదించడము సాధారణము గా జరిగేపనికాదు. ఒక వేళ విషయం గట్టిదై సభవారి హక్కులకు భంగముకలిగినట్లు కనిపించినా తేరదానిని హక్కులసంఘం ముందుకు పంపించవలసివచ్చినా, అప్పుడు పార్లమెంటుపద్ధతులకు మన శాసనసభ పద్ధతులకు భేదము వుంది. లోక్ సభ అయితే విషయం సవ్యమైందో కాదో సభాపతే, తమ మందివిమర్శలో నిర్ణయించి లోక్ సభ నిబంధనలలో 222 నిబంధన ప్రకారము దానిని దర్యాప్తు పెట్టవచ్చో రాదో నిర్ణయిస్తారు. ఆ తరువాత జరుగవలసిన తతంగము జరుగుతుంది. కాని మన శాసనసభలో అనుసరిస్తున్న పద్ధతి ఇంతో విభిన్నమైనది. ఇక్కడ సభాపతి పక్షపాతి కూడా కాబట్టి ఆ నిబంధన 177 వ నిబంధన ప్రకారము సవ్యమైనదో కాదో తేల్చవలసి వుంటుంది. విషయము సవ్యమైనదని సభాపతి తేల్చినట్లయితే సభవారు దానిని పరిష్కరించడమో, లేక పోతే హక్కులసంఘానికి పంపడమో జరుగుతుంది.

ఇప్పుడు ఇక్కడ విషయం సవ్యమైనదో కాదో నిర్ణయించవలసి వుంటే, కొంచెము సేపు అన్ని విషయాలు తెలుసుకొని తీర్పు ఇవ్వగలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఈ విషయం ఆలస్యమయినదని

గ్రామీణప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధి

46 ప్రాజెక్టులు అమలు జరపాలని ఢిల్లీసభ నిర్ణయం: అక్టోబర్‌లో సాంకేతిక ఆర్థికసర్వే

న్యూఢిల్లీ, జూలై 22:

గ్రామీణ ప్రాంతాలలో లఘుపరిశ్రమల అభివృద్ధి చేసేందుకు గాను రూపొందించిన పథకపు లక్ష్యాలను గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టుల సమావేశం ఆమోదించింది.

గ్రామీణ ప్రాంతాలలో లఘు పరిశ్రమల అభివృద్ధిచేసే పథకాలను పరిశీలించటానికిగాను ఈ సమావేశాన్ని ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసింది. నేడిక్కడ సమాప్తమైన రెండవరోజు సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, కేంద్ర ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

విరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచటానికి గాను గ్రామీణ ప్రాంతాలలో లఘు పరిశ్రమల అభివృద్ధి చేయాలని ఈపథకం లక్ష్యిస్తున్నది.

వివిధ రాష్ట్రాలలో 42 గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులను, కేంద్రపాలిత ప్రాంతాలలో నాలు ప్రాజెక్టులనూ ఏర్పాటు చేయాలని సమావేశం ఆమోదించింది. ఇవికాక పెద్ద పెద్ద పారిశ్రామిక ప్రాజెక్టులకు సమాంతరంగా గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులనుకూడ ఏర్పాటు చేస్తారు. మొదట తయారు చేసిన పథకంలో 40 ప్రాజెక్టులు మాత్రమే ఉన్నాయి. కాని రాష్ట్రాల అభ్యర్థనపై సంఖ్య పెంచటం జరిగింది.

ఈ ప్రాజెక్టులకుగాను ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో వచ్చే ఆరేళ్లలో సాంకేతిక, ఆర్థిక సర్వే కార్యక్రమం ఆరంభిస్తారు. ఈ సర్వే మూడు నెలలలో పూర్తి అవుతుంది. ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమం విషయంలో తీసుకునే నిర్ణయాలకు ఈ సర్వే యే ప్రాతిపదిక కాగలదు. మొదటి సంవత్సరం 46 ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారు. మూడవ ప్రణాళికలోని మిగిలిన సంవత్సరాలలో అలాంటి ప్రాజెక్టులే మరి కొన్ని ప్రారంభించగలరని భావిస్తున్నారు.

సమావేశాని కధ్యక్షత వహించిన శ్రీ నందా మాట్లాడుతూ గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు నాణ్యంలో గొప్పగానూ, ధరలో చౌకగానూ ఉండాలని అన్నారు.

సమర్థమైన మార్కెటింగ్ పద్ధతిని ఏర్పాటు చేయటం చాల అవసరమని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాలను బట్టి ఏయే పరిశ్రమలు స్థాపించాలో ఎంతో జాగ్రత్త వహించాలని శ్రీ నందా అన్నారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆర్థిక సామాజిక సమతను పెంపొందించాలనీ, ఉత్పత్తిదారుని వ్యక్తిత్వాన్ని వృద్ధి చేయాలనీ, ఆర్థిక వీడనావకాశాలను తగ్గించాలనీ, ఉద్యోగాలకూ సామాన్యునికీ మధ్య పరిచయమైన సంబంధం ఉండేట్లు చూడాలనీ అన్నారు.

ప్రజాస్వామ్యంపై డి. ఎం. కె. అవిశ్వాసం

మంత్రివెంకట్రామన్ వ్యాఖ్య

మద్రాసు, జూలై 23: డి. యం. కె. పార్టీకి ప్రజాస్వామ్య విధానాలంటే విశ్వాసమున్నట్లులేదని మొన్నటి అల్లర్లనుచూస్తే బస్సులపై రాళ్లుదుర్వడం తీరు గమనిస్తే వారు నిజంగా పరిశ్రమల జాతీయాన్ని కోరుకున్నారా అన్నది అనుమానంగావుందని మద్రాసు మంత్రి శ్రీ వెంకట్రామన్ పెరంబూరులో జరిగిన ఒక బహిరంగసభలో నిన్న అన్నారు.

ధరలను తగ్గించుకోమని ప్రజలకు చెప్పిన డి. యం. కె. ప్రభుత్వం బస్సులపై రాళ్ళు రువ్వింది. ప్రభుత్వంలోకి రావడానికిగాని, ధరలు తగ్గించడానికి గాని యిలిగావు పద్ధతులు. ఆపెంపీలోగలవారి బలాన్ని వినియోగించుకొని ధరల తగ్గుదలకు తీసుకోగల చర్యలను ప్రభుత్వానికి ఆపారీ విన్నవించాలి. అదీ మార్గం అని పరిశీనులమంత్రి శ్రీ వెంకట్రామన్ చెప్పాగు.

సమితి ఆధ్వర్యాన కాంగోలో పనిచేస్తున్న భారతి గూర్కా రైఫిల్స్ దళానికి చెందిన 2-వ పటాలమువారు జూన్ 26 వ తేదీన "ఆపరేషన్ క్రాస్ అండ్ మార్టార్ బ్లాస్" దికోత్సవం జరుపుకున్నారు. రెండవ ప్రపంచయుద్ధంలో 1944 జూన్ 24, 25 తేదీల రాత్రిళ్ళలో బర్మా యుద్ధాంగణాలలో ఈ రైఫిల్స్ పటాలము అత్యంత సాహసకార్యాలు ప్రదర్శించి "విక్టోరియా క్రాస్" బహుమతులను మూడింటిని సంపాదించింది. ఈ 18 ఏండ్లకుగాను గతిమాసం ప్రత్యేకంగా ఈ బహుమతులదినోత్సవం జరుపుకున్నారు. ఈ చిత్రంలో విక్టోరియా క్రాస్ బహుమతులు పొందిన సుబేదారు మేజర్ గజేసింగ్ (కుడి) సుబేదార్ అగన్‌సింగ్ రాయ్‌లను చూడవచ్చు. వీరు ఇప్పుడు కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్లీలో పనిచేస్తున్నారు. మూడవబహుమతి సుబేదార్ నేత్రబహదూర్ థాపాకు, స్వర్గస్థుడైనతరువాతి బహుమాకరించబడింది.

"శుద్ధ ఆయుర్వేదాన్ని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుప్రోత్సహించాలి"

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ అభిప్రాయం: ఆయుర్వేద మహామండలి విజ్ఞప్తికి జవాబు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 22: శుద్ధ ఆయుర్వేదాన్ని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఇకనైనా అధికంగా ప్రోత్సహించవలసిన అభిప్రాయాన్ని రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ వెలడించారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి, ఆయుర్వేద విద్వత్ పరిషత్‌ల పక్షాన నిన్న పండిత శ్రీ వి. టి. వి. రామానుజస్వామి నాయకత్వాన ఒక రాయబార వర్గంవారు బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో డా॥ రాధాకృష్ణను దర్శించి ఆయుర్వేదాభివృద్ధికి గాను ప్రభుత్వాలు చేయవలసిన సహాయము, తీసుకోవలసిన చర్యలు వివరించారు. రాయబార వర్గంలో ఈ క్రింది వారు వున్నారు: డా॥ చక్రపాణుల నరసింహాచార్యులు, వైద్య శ్రీ ప్రకాశచంద్ర శిరిపతి, పండిత అనుముల రామబాధశాస్త్రి, శ్రీ బొబ్బిలి లక్ష్మణాచార్యులు, శ్రీ ప్రద్యుమ్నాచార్య. పంచాగ్నుల సుబ్రహ్మణ్యశాస్త్రి, రామచంద్ర గోవిందవాయక్, చామంటి శుక్లేశ్వరరావు.

రాయబార వర్గంవారు శుద్ధ ఆయుర్వేదాన్ని ప్రోత్సహించాలనీ, కేంద్ర రాష్ట్రప్రభుత్వములు ఒకవంక ఆయుర్వేదాన్ని శుద్ధంగానే ప్రోత్సహిస్తామంటూ మరొకవైపు అందుకు భిన్నంగా ఆయుర్వేదేతరులను ఆయుర్వేద శాఖలో నియమించుటవలన, ఆయుర్వేదం అభివృద్ధివంక ప్రభుత్వకృషి వ్యర్థమౌతున్నదన్నారు.

ఆయుర్వేదకళాశాలలో ఆయుర్వేదాధ్యయనులుగా ఆయుర్వేదశాస్త్రం ఎడ అనురాగం, అభిలాష వున్నవారిని గాక, ఆయుర్వేదశాస్త్ర సిద్ధాంతములకు విరుద్ధమైన భావాలుగలిగి నవారను పి.యు.సి. మున్నగు ఆంగ్ల విద్యార్థులను ఆయుర్వేదకళాశాలలో చేర్చుకొనుటవలన, వారికి ఆయుర్వేదమువ భక్తి శ్రద్ధలులేక, పమ్మెలు - ఆందోళన జరుగుతున్నవని, గనుక సంప్రదాయ విద్యార్థులను, అనువంశిక ఆయుర్వేద కుటుంబాలను చెందినవారలకు ఆయుర్వేదకళాశాలలో అధ్యయనులుగా చేర్చుకొన వీలుకలిగించినట్లయితే ఆయుర్వేదకళాశాలలు అభివృద్ధినందు, ఆయుర్వేదశాస్త్రం దీప్తి నందగలదని అన్నారు. ఆయుర్వేదౌషధాలైన ఆసవారిష్టములపైగల నిషేధాన్ని రద్దుచేయగలని, డ్రగ్ కంట్రోల్ ఆక్టును ఆయుర్వేద ఔషధములకు వర్తింపనేయరాదని రాయబారవర్గంవారు కోరారు. రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆయుర్వేదం ఎడ భారతీయ కవిల, శాస్త్రజ్ఞుల పాండిత్యప్రభావములుగలవారి నందున ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆయుర్వేదాభ్యున్నతికి దోహదమొసగవలసినదిగా కోరారు.

రాష్ట్రపతి రాయబారవర్గాన్ని కలుసుకున్నందుకు తమ పంచ పాన్ని వ్యక్తీకరించి, ఆయుర్వేదాభ్యున్నతికి తమ చేతనయినంత సహాయం చేస్తానన్నారు. తన చిన్నవాట కాశహస్తిలో గల విఖ్యాత ఆయుర్వేద వైద్యుల చికిత్సా ప్రావీణ్యతను గూర్చి ముచ్చటించారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గారికి ఆంధ్రప్రదేశ్ మహామండలి ప్రచురణ 'వైద్యశ్రీ' సంపుటాన్ని వైద్యశ్రీ ప్రకాశచంద్ర శిరిపతిగారు బహూకరించారు. 'వైద్యకళ' సంపాదకులు డా॥ చక్రపాణుల నరసింహాచార్యులు 'వైద్యకళ' సంచికలను రాష్ట్రపతికి సమర్పించారు.

గోవాలో సమాజాభివృద్ధి బ్లాకులు

పంజిం, జూలై 21: గోవా, దయ్యూ, డామన్‌లలో సమాజ అభివృద్ధి బ్లాకులను అంచెలవారీగా నెలకొల్పేపథకం రచించారు. ఆ మూడు ప్రాంతాలను తిరిమాకళింతో సమానంగా అభివృద్ధిచేయడం జరుగుతుంది.

వచ్చే మూడు నెలలలోను ముందు మూడుబ్లాకులను ఈ మూడు ప్రాంతాలలో నెలకొల్పుతారు. వచ్చేఏడాది ఏప్రిల్ నాటికి మరో మూడు ఏర్పాటవుతాయి. 1963 అక్టోబరుకు మొత్తం 10 లేక 12 బ్లాకులు ఏర్పాటుచేస్తారు. కళింగలోని మిగతాబ్లాకులలో అమలు జరిగే పనులే ఇక్కడకూడా అమలు జరుగుతాయి అయితే వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ పరిశ్రమలు, విద్య, వయోజనవిద్య, గురించి విశేషంగా కృషిచేస్తారు.

అమలాపురం కాలేజి విద్యార్థి సమితి

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, జూలై 21: స్థానిక ఎస్. కె. బి. ఆర్. కాలేజి విద్యార్థి సమితి (స్టూడెంట్స్ ఫోరం) అధ్యక్షునిని ఎన్నికను తాత్కాలికంగా ఆపుదలచేస్తూ జిల్లామున్సబు శ్రీ బి. నరసింగరావు ఉత్తర్వు జారీచేశారు. ఎన్నిక చేయు జరుగవలసివుండినది.

అధ్యక్షునిని ఎన్నికను ఆపుదల చేస్తూనూ, పోటీలేకుండా తాను అధ్యక్షుడుగా ఎన్నికయినట్లు ప్రకటిస్తూనూ ఇంజక్షన్ ఉత్తర్వు జారీచేయవలసిందిగా మున్సబును కోరుతూ, కళాశాల ప్రిన్సిపాల్ పైన, పి. కె. రావు పైన జిల్లా మున్సబుకోర్టులో శ్రీ పేదుమూరి కనకరాజు దావా వేశారు.

శ్రీ పి. కె. రావు ఎమిషేషన్ చెల్లక పోయినప్పటికి, చెల్లునదిగా ప్రిన్సిపాల్ ప్రకటించారని, పి. కె. రావు గారి పేషను పత్రంలో తాను పోటీచేయదలచిన సీటుపేరు కూడా లేదని ఆరోపింపబడినది.

కేసు విచారణ యీనెల 27 వ తేదీకి వాయిదాపడింది. శ్రీ కనకరాజు తరఫున వకీళ్లు శ్రీ కూచిమంచి వెంకటరత్నం, శ్రీ పాలనమ్మి సూర్యారావు గార్లు, శ్రీ పి. కె. రావు తరఫున వకీళ్లు శ్రీ ఎ. కామేశ్వరరావు, శ్రీ కె. కృష్ణమోహన్ గారు కోర్టుకు హాజరయ్యారు.

అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రులతో మీనన్ ముచ్చట

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ ఇ ఆహ్వానంపై విందుకు హాజరు

జెనీవా, జూలై 23: భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న నిక్కడ అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రులను విడివిడిగా కలుసుకొన్నారు.

సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ అండ్రీ గ్రోమికోను నిన్న వుదయం కలుసుకొన్నారు. చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ ఇ కోరికపై ఆయనతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. సాయంత్రం అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్‌తోను, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్‌తోను విడివిడిగా సంభాషించారు.

లావోస్ మహాసభకు చెందిన 14 రాజ్యాలు చేసు ఒప్పందాలపై సంతకాలు చెయ్యబోతున్న సందర్భంలో మధ్యాహ్నపు విందు ఏర్పాటుచేసినట్లు అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది. లావోస్‌లో యుద్ధ విరమణపై అజమాయిషీ వహిస్తున్న అంతర్జాతీయ సంఘానికి భారత్ అధ్యక్షస్థానం వహిస్తున్నారు.

లావోస్ ప్రధాని, తటస్థ విధానవర్గానాయకుడు కొన్నా ఫౌమా రాకుమారునితో శ్రీ మీనన్ ఈ వరకే ఇష్టాగోష్ఠి చర్చలు జరిపివున్నారు.

"ఆకాలీల చీలిక శాశ్వతం; రాజీకి అవకాశం లేదు"

ప్రతికూలవర్గం సభలో ఫతేసింగ్ ప్రకటన: తారాసింగ్ దీక్ష విరమణపై తీవ్ర విమర్శ

లూధియానా, జూలై 22:

అకాలీల విభిన్నవర్గాల మధ్య రాజీ కుదుర్చుకునే అవకాశంలేదని త్వరలో తాము నీక్కు ప్రతినిధులను సంప్రదించి నీక్కుల కొక కొత్త కార్యక్రమాన్ని ప్రకటించనున్నామని నేడు అకాలీనాయకుడు, శ్రీ సంత్ ఫతేసింగ్ వెల్లడి చేశారు.

ఇదివరకే 12 మైళ్ల దూరంలోవున్న గురుద్వారా నీక్కుయాత్రలో అకాలీ దళంలోని ప్రతికూల వర్గంవారు సమావేశమయ్యారు.

పంజాబీసుబా సాధన కు మాస్టర్ తారాసింగ్ చేపట్టిన నిరాహారదీక్షను లక్ష్యం సాధించకుండానే విరమించుకోవటం నీక్కుల ప్రతిష్టకు తలవంపులయ్యిందని మాస్టర్ తారాసింగ్ తెలిపి తక్కువ చేష్టలకు నీక్కుజాతి అవహేళన పాలయ్యిందని శ్రీ సంత్ ఫతేసింగ్, అన్నారు.

శిరోమణి గురుద్వార ప్రబంధక సంఘంలోని 151 మంది మధ్యస్థుల్లో సభకు 78 మంది హాజరయ్యారు. ఢిల్లీ నుండి, పంజాబ్ నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు. సభకు శ్రీ ఫతేసింగ్ అధ్యక్షత వహించారు. సభలో అకాలీ కాదనసభ్యులు 8 మంది పాల్గొన్నారు.

పంజాబీసుబా పునర్వ్యవస్థీకరణ సందర్భంలో నిర్బంధింపబడివున్న శ్రీ హజారాసింగ్ గిల్ ఎం. ఎల్. ఎ. శ్రీ మోహన్ సింగ్ టర్ సభకు శుభాకాంక్షలు పంపారు.

మాస్టర్ తారాసింగ్ అసమర్థ పునాయకత్వానికి నిరసనగా ఒక నిరసనోద్యమం సాగించటానికి సభ్యులు కంకణం కట్టుకొన్నారు.

మాస్టర్ తారాసింగ్ పంజాబీ సుబా స్థాపనవిషయంలో తనమాట నిలబెట్టుకోలేకపోయిన ఫలితంగా నీక్కు జాతి సిద్ధాంతాలు బలాన్ని కోల్పోయాయని తెల్పుతూ సమావేశం ఒక తీర్మానం చేసింది. మతి విచక్షణాలకు దూరంగా రాష్ట్రంలోని అన్నిజాతులవారి సంపూర్ణ సహకారంతో కేవలం భాషా ప్రాతిపదికపై పంజాబీసుబా ఏర్పాటును కోరగల్గుట్టు సభ్యులు పునరుద్ఘాటించారు.

అకాలీదళ్ లోని అవకాశవాదులను ఆవాంఛనీయ వ్యక్తులను పూర్తిగా తొలగించాలని కోరుతూ సమావేశం మరొక తీర్మానంచేసింది.

అకాలీదళ్ నుండి శ్రీ పుత్రమివంగల్, శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్‌లను తొలగించటంలో మాస్టర్ తారాసింగ్ చర్యను సభ్యులు తీవ్రంగా విరసించారు. ఆ ఇద్దరి నాయకత్వంలో తమకు గల సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిచేశారు.

అకాలీదళ్ ఎన్నికలను నిర్వహించటానికి ఒక నిష్పక్షపాత యంత్రాంగం ఏర్పాటు కావాలని సభ్యులు కోరారు.

వాషింగ్‌టన్, జూలై 21: 18 మంది పర్వతారోహకులు గల అమెరికన్ బృందం ఒకటి వచ్చే ఏడు చివరి కాలంలో ఎవరెస్టు శిఖరాగ్రారోహణకు పూనుకోగలదని, దీనికి యిదివరకు హిమాలయాల్లో మంచి అనుభవంగల కాలిఫోర్నియాకు చెందిన డ్రెహోన్ ఫర్త్ నాయకత్వం వహిస్తారు.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—విక్షేపమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళికొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన భరోసా నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితమగు నందుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్
ప్రైవేట్ లిమిటెడ్,
హేస్టింగ్స్ బిల్డింగ్స్,
లార్ బజారు, కలకత్తా-1

ఉచితము
75 క్రికెట్‌స్టార్ కార్డ్స్ బొమ్మలతో పూర్తి సీరిస్‌కు బదులుగా ఒకటి చొప్పున ఆల్బం పంపుము

ఏ. ఐ. ఫ్రూటీ ఆనందకరమైనవి, పుష్టికరమైనవి విమ్మకొనుటకు
6 రుచులలోగలవు
పైనాపిల్
ఆరెంజ్
చెర్రీ
పోకర్
నట్స్
లెమన్
అందరికీ అప్పజేసిన ఎందు
'ఏ' ఒకటి ఫ్రూటీ ని ఎదురు చూడండి
'ఏ' ఒకటి ఫ్రూటీ లోనే మీ అభిమాన క్రికెట్ స్టార్స్ కార్టూన్ బొమ్మలు వున్నవి.
కలకత్తా
కనెక్షనరీ వర్క్స్
బొంబాయి-16
BH-CC-TEL.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు
హేమో-డ్రాక్సో మాల్ట్!
హేమో-డ్రాక్సో మాల్ట్ శక్తివిస్తే అమిత అవయవాలు కంపు. అవి రక్త వర్ధకమైనవి కనుక పరమాణు పదార్థమును యిస్తాయి. దాని కాలపరిగా వాడబడుతున్న హేమో-డ్రాక్సో మాల్ట్ నిమ్మలిని శక్తివర్ధకాలతో తయారుచేసి తయారవుతుంది. సహకారి ప్రమాణ.

అతిలోక్ ఉపత్తి.
A 62-472. TEL.

BM
రేపే శతదినోత్సవము
కర్నూలు .... విక్టరీ టాకీస్
బాబూమూవీస్ వారి
మంచిమనసులు
నాగేశ్వరరావు-రంగారావు-గుమ్మడి-రమణారెడ్డి-నాగభూషణం-సావిత్రి-జానకి-సూర్యకాంతం-వాసంతి. బి-ఎ-నిర్మాత, డైరెక్షన్ మరియు సాంకేతికనిపుణులు పాల్గొందురు
నేడే సంయుక్త రజతోత్సవం
హైదరాబాద్...రమణ్; సికింద్రాబాద్...రాజేశ్వర్
N.V.K.R

మీరు ఒక వందు తొక్కను ఒలిచి లోపలి గుజ్జును తింటారు. ఆ తొక్క ఎక్కడకు పోతోంది? దానివలన ప్రమాదం కలుగకుండా దానిని దూరంగా విసిరి వేయాలంటే కొంత ప్రయత్నం అవసరం.

మీ ఆరోగ్యంకోసం, యితరుల భద్రత కొరకు, తుక్కును పళ్ళతొక్కలను చెత్త డబ్బాలలో వేసే శ్రమను తీసుకోలేరా?

పళ్లతొక్కలను నిర్లక్ష్యంగా ప్లాటుఫారముల మీద పడవేయటంవలన, అనేకమందికి గాయాలు తగలడం సంభవిస్తోంది.

సరయిన స్థలాలలో సరయిన పద్ధతులు



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras : 22244 & 21747 Hyderabad: 5703